


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 116 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం ఆదివారం 8 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 116 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SUN 8 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## కొత్తగా ఆలోచించే వారి కోసం

# ‘క్రియేటివ్ సిటీ’

### సీఎం చంద్రబాబు ప్రకటన



- ఢిల్లీలో రైసినా డైలాగ్-2026 సదస్సు
- ఈ సదస్సుకు హాజరైన తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఘనత
- త్వరలో అమరావతి వేదికగా గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు
- సాంకేతికతతో భారత్‌కు రివర్స్ మైగ్రేషన్ తప్పదని సీఎం వెల్లడి
- దక్షిణాదిలో తగ్గుతున్న జననాల రేటును పెంచేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

పెన్ పవర్ డెస్క్:"విభిన్నంగా ఆలోచించే వారి కోసం, సృజనాత్మకతకు పెద్దపీట వేసే మేధావుల కోసం అమరావతిలో అత్యాధునికమైన 'క్రియేటివ్ సిటీ'ని నిర్మిస్తున్నాం. కేవలం పరిపాలనా నగరంగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సులో పాల్గొన్న ఆయన, తన ప్రసంగంలో అమరావతి అభివృద్ధికి సంబంధించి కీలక విషయాలను ప్రపంచ దేశాల ప్రతినిధులతో పంచుకున్నారు. అమరావతిలో కేవలం భవనాలు మాత్రమే ఉండవని, అక్కడ డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ వంటి భవిష్యత్ ఆధారిత రంగాలు కొలువుదీరుతాయని

మిగతా 2లో



## జగన్ ను ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారు

- తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారన్న సజ్జల
- తమ హయాంలో తిరుమలలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని వెల్లడి
- బీఆర్ నాయుడు విషయంలో చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ ను రాజకీయంగా ఎదుర్కోలేకే ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డూ ప్రసాదంపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.లడ్డూ ప్రసాదంలో జంతువుల

మిగతా 2లో



## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది

- ప్రజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్
- ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్
- రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్

పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు.మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని

మిగతా 2లో

## హార్ముజ్ జలసంధిలో ఆయిల్ ట్యాంకర్‌పై

# ఇరాన్ దాడి...

### మరింత ముదిరిన ఉద్రిక్తతలు



- హార్ముజ్ జలసంధిలో 'ప్రైమా' అనే ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి
- హెచ్చరికలు పట్టించుకోకపోవడంతో డ్రోన్‌తో విరుచుకుపడ్డ ఆర్మీ
- శత్రు దేశాల నౌకలకు జలసంధిలో అనుమతి లేదన్న ఇరాన్
- గత ఎనిమిది రోజులుగా జలసంధి తమ ఆధీనంలోనే ఉందన్న ఐఆర్‌జీసీ
- జలసంధిని పూర్తిగా మూసివేయలేదని ఇరాన్ ప్రభుత్వం స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. శనివారం హార్ముజ్ జలసంధి గుండా వెళుతున్న 'ప్రైమా' అనే ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషన్ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) దాడి చేసింది. తమ హెచ్చరికలను బేఖాతరు చేసినందుకే ఈ నౌకపై దాడి చేశామని ఇరాన్ సైన్యం ప్రకటించింది.

మిగతా 2లో



## ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గపై నాన్ బెయిలబుల్ వారెంట్

- డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో లక్ష్మీదుర్గను ఏ-2గా చేర్చిన సిట్ అధికారులు
- సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం ఎస్సీ ఎస్టీ కోర్టులో ఛార్జిషీట్
- కోర్టు ఆదేశాలతో లక్ష్మీ దుర్గ కోసం ముమ్మరంగా గాలిస్తున్న పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గకు రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

మిగతా 2లో



## చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం

- జయసుధకు ఏఎన్నార్ అవార్డు
- ఉత్తమ చిత్రం - రాజు వెడ్స్ రాంబాయి
- ఉత్తమ నటుడు - నాగ చైతన్య (తండేల్)
- ఉత్తమ నటి - రష్మిక (ది గర్ల్‌ఫ్రెండ్)
- ఉత్తమ దర్శకుడు - సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)

పెన్ పవర్ డెస్క్:2025లో విడుదలైన చిత్రాలకు సంబంధించి 'గద్దర్ ఫిలిం అవార్డ్స్-2025' విజేతలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. జ్యూరీ సభ్యులు విజేతల పేర్లను ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. 2025 జనవరి 1 నుంచి

మిగతా 2లో



## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

- చంద్రబాబు జనాభా విధానంపై వైఎస్ షర్మిల వ్యంగ్యం
- ఉన్న పిల్లలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు ఎందుకని ప్రశ్న
- నిరుద్యోగులు ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటున్నారని ఆవేదన
- రాష్ట్ర అప్పులు 12 లక్షల కోట్లకు చేరాయని మండిపాటు


పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు

మిగతా 2లో


## భారత్‌లో పెరిగిన బిలియనీర్ల సంఖ్య...

- ప్రపంచంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న మూడో దేశంగా భారత్
- గతేడాదితో పోలిస్తే కొత్తగా చేరిన మరో 24 మంది కుబేరులు
- ఏకంగా రూ.112.6 లక్షల కోట్లకు చేరిన మొత్తం సంపద
- హెల్త్‌కేర్ రంగం నుంచే అత్యధికంగా కొత్త బిలియనీర్లు
- ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హోదాను కోల్పోయిన ముంబై

పెన్ పవర్ డెస్క్:భారత్‌లో సంపన్నుల సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. తాజాగా విడుదలైన 'హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2026' ప్రకారం.. ప్రపంచంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశాల జాబితాలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. అమెరికా, చైనా తర్వాత భారత్ ఈ ఘనత సాధించింది. ప్రస్తుతం దేశంలో మొత్తం 308 మంది బిలియనీర్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. దేశంలో సంపద సృష్టి, ఆర్థిక వృద్ధి బలంగా ఉందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి



మిగతా 2లో



## సుందర్ పిచాయ్ కి 63 వేల కోట్ల జీతం!

- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌కు భారీ వేతనం.. ప్రపంచంలోనే అత్యధిక జీతం!
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌కు భారీ వేతన ప్యాకేజీ ప్రకటన
- రాబోయే మూడేళ్లలో రూ. 6,361 కోట్లు ఆర్జించే అవకాశం
- కంపెనీ పనితీరు ఆధారంగా రెట్టింపు కానున్న స్టాక్ యూనిట్లు
- వేమో, వింగ్ వంటి అటానమస్ వెంచర్ల వృద్ధికి ప్రోత్సాహకాలు

మిగతా 2లో



## ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి

- ఎనిమిదో రోజుకు చేరుకున్న యుద్ధం
- ఇప్పటి వరకు చేసిన దాడికి 'సారీ' అన్న పెజెష్కియాన్
- గల్ఫ్ దేశాలపై ఇక దాడులు చేయబోమన్న అధ్యక్షుడు
- పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం ప్రతిదాడి చేస్తామని హెచ్చరిక

# ఎడిటర్ వ్యూ

## గల్ఫ్ బాధితులకు రక్షణ ఏదీ?

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులతో పశ్చిమాసియా దేశాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. భీకర యుద్ధం జరుగుతున్న ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది భారతీయులు భిక్కుభిక్కుమంటూ దినమెక గండంగా గడుపుతున్నారు. గల్ఫ్ దేశాల్లో అత్యధికంగా యూఏఈ (దుబాయి)లో 43 లక్షలు, సౌదీ అరెబియాలో 27 లక్షలా 47 వేలు, ఖతార్, కువైట్..ఇలా ఆయా దేశాల్లో లక్షల సంఖ్యలో మన భారతీయులు ఉద్యోగ, ఉపాధి కోసం వలస వెళ్లినట్లు లెక్కలు చెబుతున్నాయి. నిత్యం మిసైళ్ల వర్షం కురుస్తున్న ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల్లోనూ యాభై వేల మంది వరకు భారతీయులున్నట్లు అంచనా. ఈ రెండు దేశాల్లో మరింత భయానక వాతావరణం నెలకొన్నట్లు స్పష్టమౌతుంది. రానున్న రోజుల్లో మరింత భీకర యుద్ధం జరిగే అవకాశాలున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. పొట్ట చేతపట్టుకుని గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయుల్లో ఎక్కువ మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో రోజు వారి కూలీగా చేరిన వారే ఎక్కువగా ఉన్నారు. షిప్పింగ్, పోర్టు కంపెనీల్లో భారతీయులు పనిచేస్తున్నారు. వారి పరిస్థితి ముందు నుయ్యి-వెనుక గొయ్యిలా మారింది. ఇప్పటికే దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు వార్తలొచ్చాయి. యుద్ధ వాతావరణంలో బయట పనులు చేయలేని పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో వారి జీవన మనుగడ అత్యంత క్లిష్టంగా మారినట్లు తెలుస్తోంది. స్వస్థలాల్లో అప్పులు చేసి గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయులకు ప్రస్తుత యుద్ధవాతావరణంలో మన ప్రభుత్వాల నుండి భరోసా లభించడం లేదు. ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులు తమ కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో యూఏఈ పాలకులు ప్రవాసీయులకు కొంత భరోసా కల్పిస్తున్నారు. విమానాలు రద్దయినందున ఆయా హోటళ్లు, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని బలవంతంగా ఖాళీ చేయించవద్దని ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ అక్కడి ప్రజలకు కొంత సహకారం అందిస్తున్నారు. కాగా..మన భారత ప్రధాని పలు దేశాధినేతలతో ఫోన్లో మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఢిల్లీలో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. వీటితో చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో ఉన్న భరతీయులకు రక్షణతో పాటు ఇక్కడి కుటుంబాలకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలేవీ కనిపించక పోవడం బాధాకరం. గల్ఫ్ దేశాల్లో భారతీయులు తీవ్ర భయాందోళనలో భిక్కు భిక్కుమంటూ గడుపుతున్న నేపథ్యంలో భారత ప్రధాని పుదుచ్చేరి, తమిళనాడు, కెనడా పర్యటనలు చేశారు. కేంద్ర మంత్రులు సైతం సొంత నియోజక వర్గాల పర్యటనలకే పరిమితమైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయా దేశాల్లోని భారతీయుల బాగోగులు పట్టించుకునే వారే కరువయ్యారనే విమర్శలున్నాయి. దేశ వ్యాప్తంగా ఆయా పార్లమెంటు నియోజక వర్గాల వారీగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి..ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీంతో పాటు గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులకు రక్షణతో పాటు అహారం, ఇతర అవసరాలు తీర్చేలా కార్యచరణ చేపట్టాల్సి ఉంది. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం భారత్‌పై ఏ మేరకు పడుతుందనే అందోళన నెలకొంది. ప్రధానంగా హోర్మూజ్ జలసంధి మూసివేతతో చమురు ట్యాంకర్ల నిలిపివేత ప్రభావం ధరల పెరుగుదలకు కారణమయ్యే అవకాశాలున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బ్యారెల్ ధర 80 డాలర్లకు పెరిగిందని, క్రమ క్రమంగా మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచబోమనే కేంద్ర ప్రభుత్వ ప్రకటన కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పెట్రో ఉత్పత్తులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాభై శాతం వ్యాట్‌ను వసూలు చేస్తున్నందున ప్రపంచ మార్కెట్‌లో క్రూడ్ అయిల్ ధర పెరిగినా నష్టాలు మాత్రం వచ్చే అకాశాలు లేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ బహిరంగ మార్కెట్‌లో పెట్రో ధరలను ప్రభుత్వం పెంచితే..అనివార్యంగా సరుకులు, వస్తువుల ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉంది. ఈ ప్రభావం దేశవ్యాప్త ఆందోళనలకు దారితీసే అవకాశాలున్నాయి.

## జగన్ ను ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

కొవ్వు, కెమికల్స్ కలిపారంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని సజ్జల కొట్టిపారేశారు. వైసీపీ హయాంలోనే తిరుమలలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. మార్కెట్‌లో హెరిటేజ్ నెయ్యి ధర కంటే ఇందాపూర్, అమూల్ నెయ్యి ధరలు తక్కువగా ఉన్నాయని... కేవలం కొన్ని సంస్థలకు లబ్ధి చేకూర్చడానికే నెయ్యి కాంట్రాక్టుల విషయంలో చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. నెయ్యి కాంట్రాక్టుల వెనుక భారీ ఆర్థిక కుంభకోణం దాగి ఉందని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని సజ్జల డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసి స్వామివారి సొమ్మును దోచుకోవడమే ఈ విష ప్రచారం వెనుక ఉన్న అసలు ఉద్దేశమని విమర్శించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి సంబంధించిన వీడియోల వివాదంపై సజ్జల స్పందిస్తూ... గతంలో తమ హయాంలో సినీ నటుడు పృథ్వీపై ఆరోపణలు రాగానే తక్షణమే రాజీనామా చేయించామని, కానీ ఇప్పుడు బీఆర్ నాయుడి విషయంలో చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీఆర్ నాయుడు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల విశ్వాసాలపై చంద్రబాబుకు విశ్వాసం లేదనే విషయం మరోసారి అర్థమయిందని అన్నారు.

# సుందర్ పిచాయ్ కి 63 వేల కోట్ల జీతం!

టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ, భారత సంతతికి చెందిన సుందర్ పిచాయ్ ప్రపంచంలోనే అత్యధిక వేతనం అందుకుంటున్న ఎగ్జిక్యూటివ్‌లలో ఒకరిగా నిలిచారు. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్, ఆయనకు రాబోయే మూడేళ్ల కాలానికి గాను ఏకంగా 692 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 6,361 కోట్లు) భారీ వేతన ప్యాకేజీని ప్రకటించింది. ఈ విషయాన్ని ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో వెల్లడించింది. ఈ ప్యాకేజీ ఆయన పనితీరు, కంపెనీ వృద్ధి లక్ష్యాలతో ముడిపడి ఉండటం విశేషం. ఈ భారీ ప్యాకేజీలో ఎక్కువ భాగం పెర్ఫార్మెన్స్ స్టాక్ యూనిట్ల రూపంలో ఉంది. దీని విలువ 126 మిలియన్ డాలర్లు. ఎస్‌డపీ 100 సూచీలోని ఇతర కంపెనీలతో పోలిస్తే ఆల్ఫాబెట్ షేర్ హోల్డర్లకు లభించే రాబడి ఆధారంగా ఈ ప్యాకేజీ విలువ మారుతుంది. కంపెనీ పనితీరు లక్ష్యాలను అధిగమిస్తే, ఈ విలువ రెట్టింపు అయి 252 మిలియన్ డాలర్లకు చేరవచ్చు. ఒకవేళ లక్ష్యాలను అందుకోకపోతే దీని విలువ సున్నా కూడా కావొచ్చు. దీనికి అదనంగా సుందర్ పిచాయ్‌కు మూడేళ్ల కాలానికి 84 మిలియన్ డాలర్ల విలువైన రిస్ట్రిక్టెడ్ స్టాక్, వార్షిక వేతనంగా 2 మిలియన్లు అందనున్నాయి.

కంపెనీలోని అటానమస్ (స్వయంప్రతిపత్త) వెంచర్లైన వేమో, వింగ్ ఏవియేషన్ వృద్ధికి ఊతమిచ్చేలా ఆల్ఫాబెట్ కొత్తగా 350 మిలియన్ డాలర్ల విలువైన స్టాక్ ప్రోత్సాహకాలను కూడా ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా పిచాయ్‌కు వేమోలో 130 మిలియన్ డాలర్ల విలువైన స్టాక్, వింగ్ ఏవియేషన్‌లో 45 మిలియన్ డాలర్ల షేర్లు లభిస్తాయి. ఈ వెంచర్ల పనితీరు అద్భుతంగా ఉంటే ఈ స్టాక్స్ విలువ 200 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. డ్రైవర్‌లెస్ కార్లు, డెలివరీ డ్రోన్స్ వంటి క్లిష్టమైన రంగాలలో సుందర్ పిచాయ్ నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని ఆల్ఫాబెట్ బోర్డు ఈ సందర్భంగా పేర్కొంది. 2015 ఆగస్టులో సీఈఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుందర్ పిచాయ్, గూగుల్ మార్కెట్ విలువను దాదాపు ఏడు రెట్లు పెంచారు. అప్పట్లో 535 బిలియన్ డాలర్లుగా ఉన్న మార్కెట్ క్యాప్, ఇప్పుడు 3.6 ట్రిలియన్ డాలర్లకు చేరింది. 53 ఏళ్ల పిచాయ్ 2004లో గూగుల్‌లో చేరి క్రోమ్, ఆండ్రాయిడ్ వంటి కీలక విభాగాలను విజయవంతంగా నడిపి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల (96.5 మిలియన్ డాలర్లు), యాపిల్ సీఈఓ టిమ్ కుక్ (74.3 మిలియన్ డాలర్లు) వంటి వారి వార్షిక వేతనాలతో పోలిస్తే పిచాయ్ ప్యాకేజీ చాలా అధికం కావడం గమనార్హం.

## ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది.ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజేష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు. "ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరఫున, ఇరాన్ ప్రజల తరఫున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు. ఇరాన్‌పై ఆ దేశాలు దాడి చేయకపోతే తాము కూడా ఎలాంటి క్షిపణులు ప్రయోగించకూడదని తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయించింది" అని ఇరాన్ స్టేట్ టీవీలో ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

పొరుగు దేశాలపై దాడులు చేయడం తమ ఉద్దేశం కానేకాదని అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రం కాకూడదనే ఉద్దేశంతో గల్ఫ్ దేశాలపై దాడులు చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఇరాన్ లొంగిపోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై కూడా పెజెష్కియాన్ స్పందించారు. టెహ్రాన్ లొంగిపోయే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇరాన్ లేదా ఇరాన్ ప్రజలు లొంగిపోవాలనే వారి కలలను వారు సమాధి చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

## కొత్తగా ఆలోచించే వారి కోసం ‘క్రియేటివ్ సిటీ’

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిలో ‘గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్’ను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో ‘సాంకేతికత - సుపరిపాలన - భవిష్యత్తు’ అనే అంశంపై చంద్రబాబు ప్రసంగించారు. 2016 నుంచి జరుగుతున్న ఈ సదస్సుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న చంద్రబాబు, ఏపీని ‘ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ డెస్టినేషన్’గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏఐ డేటా సెంటర్లతో పాటు, ఆరోగ్య రంగంలో డ్రోన్ అంబులెన్సులు వంటి విప్లవాత్మక మార్పులు ఏపీలో ఇప్పటికే రియాలిటీలోకి వచ్చాయని గుర్తుచేశారు. పెట్టుబడుల కోసం వచ్చే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తూ, ఏపీని వ్యాపార అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దామని వివరించారు.

**అవకాశాల గనిగా భారత్**

ప్రపంచవ్యాప్తంగా భారతీయులు కీలక స్థానాల్లో ఉన్నారని, అనేక దేశాల అభివృద్ధిలో మనవారి పాత్ర మరువలేనిదని సీఎం కొనియాడారు. టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్ వంటి రంగాలను వేగంగా అందిపుచ్చుకోవడం వల్లే భారత్ అగ్రగామిగా ఎదుగుతోందన్నారు. ఒకప్పుడు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు భారత్ నుంచి మేధో వలస జరిగిందని, కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోందని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం, వనరులు ఉన్నచోటికే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని, త్వరలోనే భారత్‌కు ‘రివర్స్ మైగ్రేషన్’ మొదలవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో 60 శాతం భారత్‌లోనే ఉండటం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భారత్ దూసుకుపోతోందని, భవిష్యత్తులో ఇతర దేశాలకు విద్యుత్ ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**జనాభా నిర్వహణపై డేంజర్ బెల్స్**

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు వృద్ధుల జనాభా పెరిగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ఏపీలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చంద్రబాబు వివరించారు. ఒకప్పుడు ప్రజాప్రతినిధిగా కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేసిన తాను, నేడు ‘పాపులేషన్ మేనేజ్‌మెంట్’ (జనాభా నిర్వహణ) ఆవశ్యకత గురించి మాట్లాడుతున్నానని తెలిపారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోయిందని, దీనిని కనీసం 2.1కి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త పాలసీని తీసుకొచ్చామని చెప్పారు.పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రజలంతా జనాభా వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయంతో పాటు, నెలకు రూ.1000 అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై కూడా ఆలోచన చేస్తున్నామన్నారు. గతంలో దేశానికి ఆస్తిగా ఉన్న పెద్ద కుటుంబాలు ఇప్పుడు మైక్రో ఫ్యామిలీలుగా మారిపోయాయని, ఈ విషయంలో ప్రజల ఆలోచనా దృక్పథాన్ని మార్చాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు.

కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ సహా 110 దేశాల నుంచి వచ్చిన 2700 మందికి పైగా ప్రతినిధులు, మేధావులు, వ్యూహకర్తలు హాజరైన ఈ సదస్సులో చంద్రబాబు ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్రంతోనూ, పొరుగు రాష్ట్రాలతోనూ సమన్వయం చేసుకుంటూ ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని సీఎం వివరించారు.

## భారత్‌లో పెరిగిన బిలియనీర్ల సంఖ్య...

- మొదటి పేజి తరువాయి

.గతేడాదితో పోలిస్తే ఈసారి కొత్తగా 24 మంది బిలియనీర్ల జాబితాలో చేరారు. దీంతో భారతీయ కుబేరుల మొత్తం సంపద 10 శాతం పెరిగి రూ.112.6 లక్షల కోట్లకు (112.6 ట్రిలియన్లు) చేరింది. 199 మంది సంపద పెరగ్గా, 109 మంది సంపద తగ్గడం లేదా స్థిరంగా ఉండటం గమనార్హం. ఈసారి సంప్రదాయ రంగాలకు మించి ఇతర రంగాల వారు కూడా జాబితాలో చోటు దక్కించుకున్నారు. అత్యధికంగా హెల్త్‌కేర్ రంగం నుంచి 53 మంది, ఇండస్ట్రియల్ గూడ్స్ నుంచి 36 మంది, కన్స్యూమర్ గూడ్స్ నుంచి 31 మంది కొత్తగా ఈ జాబితాలో చేరారు. అయితే తక్కువ మంది ఉన్నప్పటికీ, ఇంధన రంగం (ఎనర్జీ) అత్యధిక సంపదను కలిగి ఉంది. కేవలం 8 మంది బిలియనీర్లే రూ.18.3 లక్షల కోట్ల సంపదతో దేశీయ కుబేరుల మొత్తం సంపదలో 16 శాతం వాటాను కలిగి ఉన్నారు. నగరాల వారీగా చూస్తే ముంబై 95 మంది బిలియనీర్లతో దేశంలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హోదాను మాత్రం ముంబై కోల్పోయింది. 133 మంది కుబేరులతో చైనాలోని షెన్‌జెన్ నగరం ఆసియాలో టాప్ ప్లేస్‌కు చేరింది. ముంబైలో కొత్తగా 15 మంది బిలియనీర్లు చేరగా, ఇది న్యూయార్క్ (14), లండన్ (9) కంటే ఎక్కువ కావడం విశేషం. ఇక భారతీయ బిలియనీర్లలో మహిళల వాటా 7 శాతంగా ఉంది. మొత్తం 23 మంది మహిళా కుబేరుల వద్ద రూ.9.8 లక్షల కోట్ల సంపద ఉన్నట్లు హురున్ నివేదిక తెలిపింది. ప్రపంచ సగటు వయసు (65) కంటే భారతీయ బిలియనీర్ల సగటు వయసు (67) ఎక్కువగా ఉండటం గమనార్హం.

## హోర్ముజ్ జలసంధిలో ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి...

- మొదటి పేజి తరువాయి

షిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం.. భద్రతా కారణాల దృష్ట్యా హోర్ముజ్ జలసంధిలో రాకపోకలను నిషేధిస్తూ ఇరాన్ నేవీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే ‘ప్రైమా’ ట్యాంకర్ ఈ నిబంధనలను ఉల్లంఘించి ముందుకు సాగడంతో, ఐఆర్‌జీసీ డ్రోన్ ద్వారా ఆ నౌకపై దాడి చేసింది. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణించిన తర్వాత, గత ఎనిమిది రోజులుగా హోర్ముజ్ జలసంధి తమ పూర్తి నియంత్రణలో ఉందని ఐఆర్‌జీసీ తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్ వంటి శత్రు దేశాలకు చెందిన లేదా వాటికి మద్దతు తెలిపే వాణిజ్య నౌకలను ఈ మార్గంలో అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా మూసివేసినట్లు వస్తున్న వార్తలను ఇరాన్ ప్రభుత్వం ఖండించింది. అంతర్జాతీయ నిబంధనల ప్రకారమే నౌకల రాకపోకలు జరుగుతున్నాయని, జలసంధిని పూర్తిగా మూసివేసే ఆలోచన ప్రస్తుతానికి లేదని ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి సయీద్ ఖతిబ్‌జాదే తెలిపారు. కానీ, యుద్ధ సమయంలో జలసంధిని నియంత్రించే హక్కు తమకు ఉందని, అమెరికా, ఇజ్రాయెల్ నౌకలు లేదా మారువేషంలో వచ్చే యుద్ధ నౌకలను మాత్రం సైనిక లక్ష్యాలుగా పరిగణించి అడ్డుకుంటామని ఇరాన్ సైన్యం హెచ్చరించింది. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ప్రతీకార దాడులు తీవ్రతరం చేయడంతో ఈ ప్రాంతంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

## చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం

- మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 31 వరకు సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలు, షార్ట్ ఫిలింలను పరిగణనలోకి తీసుకుని విజేతలను ఎంపిక చేశారు. ఈ అవార్డుల ప్రదానోత్సవం మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందజేయనున్నారు.

**స్పెషల్ అవార్డులు:**

ఎన్టీఆర్ జాతీయ అవార్డు - చిరంజీవి
ఏఎన్నార్ అవార్డు - జయసుధ
పైడి జయరాజ్ అవార్డు - కమల్ హాసన్
నాగిరెడ్డి చక్రపాణి అవార్డు - అశ్వనిదత్

**ఫీచర్ ఫిల్మ్స్:**

ఉత్తమ చిత్రం - రాజు వెడ్స్ రాంబాయి
ఉత్తమ ద్వితీయ చిత్రం - దండోరా
ఉత్తమ తృతీయ చిత్రం - ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్‌షో
ఉత్తమ నటుడు - నాగ చైతన్య (తండేల్)
ఉత్తమ నటి - రష్మిక (ది గర్ల్‌ఫ్రెండ్)
ఉత్తమ దర్శకుడు - సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ బాలనటుడు - మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో)
ఉత్తమ సహాయ నటుడు - శివాజీ
ఉత్తమ సహాయనటి - భూమిక (యూఫోరియా)
బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఆన్ నేషనల్ ఇంటిగ్రేషన్ - తండేల్
ఉత్తమ సోషల్ మెసేజ్ సినిమా - కోర్ట్
ఉత్తమ ప్రజాదరణ చిత్రం - సంక్రాంతికి వస్తున్నాం
ఉత్తమ డాక్యుమెంటరీ - యూనిటీ
బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ పరిచయ దర్శకుడు - సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్)
ఉత్తమ బాలల చిత్రం - అనగనగా
ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్ (దండోరా)
ఉత్తమ గాయకుడు - అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ గాయని - సాహితీ (కన్నప్ప)
ఉత్తమ కథా రచయిత - గుణశేఖర్ (యుఫోరియా)
ఉత్తమ స్క్రీన్‌ప్లే - అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం)
ఉత్తమ లిరిసిస్ట్ - నందకిశోర్ (కుబేర)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ - కార్తిక్ ఘట్టమనేని (మిరాయ్)
ఉత్తమ ఎడిటర్ - శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్).
ఉత్తమ సినీ గ్రంథం: ప్రభు (శూన్యం నుండి శిఖరాగ్రాలకు)
ఉత్తమ సినిమా విమర్శకుడు: హెచ్ రమేశ్ బాబు

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది

- మొదటి పేజి తరువాయి

లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండిపోతారా? అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

## ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గపై నాన్ బెయిలబుల్ వారెంట్

- మొదటి పేజి తరువాయి

గతంలో సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు సిట్ అధికారులు ఈ కేసులో దర్యాప్తును లోతుగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గను ఈ కేసులో రెండవ నిందితురాలిగా (ఏ-2) చేర్చారు. ఈ మేరకు సిట్ అధికారులు రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేశారు. పోలీసులు సమర్పించిన ఛార్జిషీట్‌ను, సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. లక్ష్మీ దుర్గపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కోర్టు ఆదేశాలు వెలువడిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం లక్ష్మీ దుర్గ ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

- మొదటి పేజి తరువాయి

సమంజసమని ఆమె ప్రశ్నించారు. "చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా? మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా? ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ?" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఖాళీ డబ్బులను పట్టుకెళ్ళిన సిబ్బంది

పెన్ పవర్ EXCLUSIVE ? ఎఫెక్ట్

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 7 :** అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అడ్డతీగల విద్యుత్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందని సిబ్బంది తెలిపారు.

ఏజెన్సీ లోని మారుమూల ప్రాంతాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలో అతి విలువైన కాపర్ వైర్లు, కరెంట్ ఆయిల్ దొంగలించబడుతుందని ఆయా గ్రామస్తులు తెలిపారు. ఈనెల 5వ తేదీన పెన్ ఫవర్ దినపత్రికలో వెలువడిన ఏజెన్సీలో మాయం అవుతున్న మినీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, తెలిసిన పట్టించుకొని విద్యుత్ శాఖ సిబ్బంది అనే శీర్షిక వెలువడిన కథనంపై అధికారులు స్పందించారు. శుక్రవారం సాయంత్రం ఖాళీగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ డబ్బాలను పట్టుకుని వెళ్లడం జరుగుతుందని విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు.



పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ఎస్సీ ,ఎస్టీ , వెనుకబడిన వర్గాల విద్య , సంక్షేమ పథకాల అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలి

- బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చెయ్యాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 7:**తూర్పు గోదావరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై శనివారం స్థానిక ఓఎన్‌జీసీ గోదావరి భవన్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై వివరాలను సమర్పించారు.ఈ సమీక్షలో భాగంగా చైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రభుత్వ పథకాలను ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూరేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. డ్రాప్ అవుట్ లు లేకుండా ఆయా వర్గాల వారు చదువుకునే విధంగా చైతన్య పరచడం ముఖ్యమన్నారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, నిర్వహణలో నాణ్యతను పెంచాలని, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక వనరులు మంజూరు కావడానికి కేంద్ర స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ అమలు , లబ్ధిదారులకు అందుతున్న సేవలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఆయా వర్గాలకు అందుతున్న సేవల్లో పారదర్శకత, ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని చైర్మన్ కిషోర్ మక్వానా సూచించారు.జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులను సూచించారు. రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా శాఖల వారీగా అవసరమైన చర్యలుతీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక భద్రత, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ఆయా వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. కమిషన్ సూచనల మేరకు కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు. అక్షరాంధ్ర లో భాగంగా విద్య వ్యాప్తి కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. వసతి గృహాలలో బాలుర కంటే బాలికల నమోదు ఎక్కువగా ఉన్నారని తెలియ చేశారు. ఓపెన్ కేటగిరీ వారితో సమానంగా ఎస్సీ ఎస్టీ వెనుక బడిన వర్గాలు విద్య ను అభ్యసించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం శాఖల వారిగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలులో అర్హత కలిగిన లబ్ధిదారులకు కమిషన్ మార్గదర్శకాల సూచనలు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తామని తెలియ చేశారు.

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల రక్షణ భద్రత కల్పించడం లో పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ వర్గాలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసులను వేగంగా నమోదు చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన పెంపొందించే చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్.డి. గయాజుద్దీన్, ఇంచార్జి ఆర్డీవోలు కె భాస్కర్ రెడ్డి, ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జే సత్యవతి, జిల్లా అధికారులు బి నగేష్, కె తిలక్ కుమార్, ఎమ్. నాగ మహేశ్వర రావు, కె వాసు దేవరావు, వి. శాంతామణి, ఏంవివి రమణ, కె లక్ష్మీ నారాయణ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా కార్డన్ డేలో విస్తృత తనిఖీలు






- ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా ప్రత్యేక డ్రైవ్

**గంగవరం, పెన్ పవర్, మార్చి 7:**మాదకద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఏఎస్పీ బి. హేమంత్ పర్యవేక్షణలో అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, అడ్డతీగల, గంగవరం ఎస్సైలు వినోద్, వెంకయ్యలతో పాటు సిబ్బంది కలిసి పాత గంగవరం ప్రాంతంలో మెగా కార్డన్ డేలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు హాట్స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక సోదాలు నిర్వహించారు .అనుమానాస్పద ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు మరియు ఇతర ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు.ఈ ఆపరేషన్‌లో మొత్తం 20 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీలలో భాగంగా 150 మంది వ్యక్తులను, 35 వాహనాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని ఐదు వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. అలాగే అక్రమంగా డీపీఎల్ మద్యం బాటిళ్లు కలిగిన వ్యక్తిపై ఒక కేసు నమోదు చేశారు.అదేవిధంగా ఒక రౌడీ షీటర్, ఒక సస్పెక్ట్ షీటర్‌ను స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు.ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి కి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి.



శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.

**పోలవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 7.**కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జగదీశ్వరి మాట్లాడారు. సమాజంలో మహిళలను గుర్తించి వారికి తగిన గౌరవం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ నుండి ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు మహిళ పక్షపాతులేనన్నారు. విశాఖపట్నంలో 172 కోట్ల రూపాయలతో వర్కింగ్ మహిళా వసతి గృహం ఏర్పాటు అభినందనీయం అన్నారు. మహిళా ఉద్యోగులు తాము పనిచేసే చోట ఉండడానికి ఈ వసతు గ్రహాలు ఎంతగానో ఉపకరిస్తాయి అన్నారు. అలాగే రాష్ట్రంలో మహిళలకు షి క్యాబ్స్ తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం సంతోషాన్ని ఇస్తుంది అన్నారు. మహిళ లు అభివృద్ధి చెందితే తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని వీరు గ్రహించారన్నారు. అందులోని భాగంగానే మహిళల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని దిగ్విజయంగా అమలు చేస్తున్నారన్నారు అని కొనియాడారు. మహిళలు ఎంతో మహిమాన్వితులని వారు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ సర్వ సౌఖ్యాలు వెదజల్లుతాయన్నారు. మహిళలు పూజించబడినచోట దేవతలు కొలువై ఉంటారన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని వారిని బాధ పెట్టకూడదని హితవు పలికారు. స్త్రీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, వ్యాపార తదితర రంగాల్లో రాణించాలని జగదీశ్వరి కోరారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కల్తీ పాల ఘటన లో మరొక మహిళ మృతి

ఈ ఘటనలో 11కి చేరిన మృతులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 7 :**నగరంలో జరిగిన పాలు కల్తీ ఘటనకు సంబంధించిన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో డెల్టా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బి అనంతలక్ష్మి ( 72) అనే మహిళ మరణించినట్లు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి కె వెంకటేశ్వర రావు తెలియజేశారు. మృతురాలి ని కుటుంబ సభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం మొత్తం 10 మంది రోగులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితి నిరంతరం పర్యవేక్షణలో ఉండగా, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగు తున్నాయన్నారు. ఈ ఘటంలో ఇంతవరకు 11 మంది మృతి చెందారు. ఆసుపత్రుల వారీగా వివరాలు ప్రకారం కిమ్స్ హాస్పటల్లో 4 మంది, డెల్టా హాస్పిటల్ లో 2 మంది, రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్ 3 మంది, రవి చైతన్య హాస్పిటల్ 1 వ్యక్తి చికిత్స పొందుతున్నారన్నారు. రోగులకు సంబంధిత నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో సముచిత వైద్య చికిత్స అందితోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె వెంకటేశ్వర రావు తెలిపారు.

# భారీ ఎత్తున కలప పట్టుకున్న అటవీ శాఖ సిబ్బంది





**వై రామవరం, పెన్ పవర్, మార్చి 7 :** మండలంలో దేవరమడుగుల గ్రామ సమీపంలో అక్రమంగా నిలువ ఉంచిన కలపను, మిషనరీ ని అడ్డతీగల అటవీ శాఖ సిబ్బంది పట్టుకున్నారు.

ముందస్తు సమాచారం మేరకు అధికారుల ఆదేశానుసారం అడ్డతీగల అటవీశాఖ సిబ్బంది భారీ ఎత్తున కలప స్వాధీనం చేసుకున్నారని గ్రామస్తులు తెలిపారు. టేకు, మారుజాతి కలప రెండు వాహనాలలో పట్టుకొని వెళ్లడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కలప కోసే యంత్రాలను కూడా పట్టుకుపోయారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకు కలపను రవాణా చేయడం జరిగిందని, కలప విలువ ఎంత ఉంటుందో ఇంకా లెక్క కట్టలేదని సిబ్బంది తెలిపారు. ఇంత భారీ ఎత్తున కలప అటవీ శాఖ సిబ్బందికి దొరకడం గ్రామములో చర్చనీయాంశంగా మారింది. పట్టుకున్న కలపలో ఎక్కువగా సింధుగా జాతికి చెందిన మారుజాతి కలప ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై అడ్డతీగల అటవీశాఖ సిబ్బందిని వివరణ కోరుటకు ప్రయత్నించగా కలపను కొలతలు వేసిన అనంతరం విలువ ఎంత ఉంటుందో తెలుస్తుందని అన్నారు.

# ఏప్రిల్ ఒకటి నుండి యుక్తధార సాఫ్ట్‌వేర్ ద్వారా ఉపాధి పనులు







- ప్రతి కుటుంబానికి 125 రోజులు ఉపాధి
- ఏపిడి రాంబాబు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 7:** ఏప్రిల్ 1వ తేదీ నుండి వి.బి.జి రామ్‌జీ పథకం కింద ఉపాధి పనులను యుక్తధార సాఫ్ట్‌వేర్ పోర్టల్ ద్వారా నిర్వహించనున్నట్లు వి.బి.జి రామ్‌జీ పథకం ఎపిడి ఎల్. రాంబాబు తెలిపారు. శనివారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ హాల్లో పోలవరం జిల్లాలోని 12 మండలాలకు చెందిన ఏపీఓలు, ఈసీలు, జేఈలు, బీఎఫ్‌టీలకు యుక్తధార సాఫ్ట్‌వేర్ పోర్టల్ విధివిధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను వి.బి.జి రామ్‌జీ పథకం ఎపిడీలు ఎల్. రాంబాబు, శ్రీకాంత్ మరియు సీఆర్‌డీ టెక్నికల్ పర్సన్ సునీల్ అందించారు. ఈ సందర్భంగా ఎపిడి ఎల్. రాంబాబు మాట్లాడుతూ, వి.బి.జి రామ్‌జీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఈ సంవత్సరం నుంచి 125 రోజులు ఉపాధి పనులు కల్పించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. అన్ని పనులను యుక్తధార సాఫ్ట్‌వేర్ పోర్టల్‌కు అనుసంధానం చేసి నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మంజూరైన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేయించడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి గుర్తించిన కొత్త పనులకు అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ పథకం కింద ముఖ్యంగా జల సంరక్షణ పనులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు సంబంధించిన పనులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలవరం జిల్లాలోని 12 మండలాల పరిధిలో ప్రతి గ్రామంలో యుక్తధార సాఫ్ట్‌వేర్ పోర్టల్ విధివిధానాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం ద్వారా ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయని, ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించడం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు సురేష్ కుమార్, ప్రకాష్, సాయిబాబా, సత్యనారాయణ, చిరంజీవి, మణికుమారి, స్వామి, శ్రీనివాస్, రాఘవయ్య, శ్యాంరాజు, అరవాలు తదితరులు, ఈసీలు, జేఈలు, టీఏలు, బీఎఫ్‌టీలూ పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా ట్రైబల్ ఫుట్బాల్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొన్న గిరిజన విద్యార్థినిలు, పీడీలు



**వై రామవరం /గుర్తేడు, పెన్ పవర్, మార్చి 7 :** మొదటి ఖేలో ఇండియా ట్రైబల్ ఫుట్బాల్ నేషనల్ గేమ్స్ 2026 లో ఆంధ్రప్రదేశ్ టీం తరపున గుర్తేడు మండలం ధారగడ్డ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు పాల్గొని విజయం సాధించడం జరిగిందని పాఠశాల హెచ్ఎం పి. విజయలక్ష్మి తెలిపారు.

కేరళలో గత నెల23వ తేదీ నుండి మార్చి మూడవ తేదీ వరకు నిర్వహించిన ఖేలో ఇండియా ఫుట్బాల్ నేషనల్ గేమ్ లో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ టీం మొదటి స్థానంలో నిలిచింది అన్నారు. ధారగడ్డ ఆశ్రమ పాఠశాల నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు వెలుగూరు విజయ,కొర్ర పరిమిల పాల్గొన్నారు అని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో మెన్ ఫుట్బాల్ విభాగంలో అదే పాఠశాల నుండి ఆర్ కొండబాబు, జి చంద్రశేఖర్ నాయుడు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారని తెలిపారు. ఒకే పాఠశాల నుండి ఇద్దరు పీడీలు, ఇద్దరు విద్యార్థినిలు మొదటి ఖేలో ఇండియా నేషనల్ గేమ్స్ లో ఆడడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారన్నారు.

## విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

- ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 07:**విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలో ఎనర్జీ కన్జర్వేషన్ యాక్టివిటీపై బోధన, బోధనేతర సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ పొదుపు భవిష్యత్తుకు వెలుగు అని చెప్పారు. విద్యుత్ వృధాను అరికట్టడం ద్వారా ఖర్చులు చాలా వరకు తగ్గటంతోపాటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అవసరం ఉన్నప్పుడు మాత్రమే లైట్లు, ఫ్యాన్లు, ఏసీలు వినియోగించుకోవాలని, అవసరం లేనప్పుడు స్విచ్ ఆపుచేసుకోవాలని, ఇలా చేయటం ద్వారా విద్యుత్ దుర్వినియోగాన్ని చాలావరకు అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా వ్యవహరించిన అసోసియేట్ డీన్ (ఎలక్ట్రికల్) డాక్టర్ కిరణ్ తీపర్తి మాట్లాడుతూ విద్యుత్తును ఆదా చేస్తే విద్యుత్తును ఉత్పత్తి చేసినట్టేనని తెలిపారు. దైనందిన రోజువారీ అలవాట్లులలో చేసుకునే చిన్న చిన్న మార్పులతో విద్యుత్తు వృధాను అరికట్టి విద్యుత్తును పొదుపు చేయటం సులభమేనని చెప్పారు. ఉద్యోగుల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ ఎస్.భరణీ దరన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్లు జానకిరామ్, హరికిషన్, జూనియర్ ఇంజనీర్లు తరుణ్ వరప్రసాద్, హేమంత్ కన్నయ్య, గణితేజ మనికంఠ, కిషోర్, తేజ రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వం తోనే మహిళా సాధికారిత సాధ్యం

- అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. మాధురి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 7:**లింగ సమానత్వం తోనే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. మాధురి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణలో మహిళా సాధికారత, హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం, సమాజంలో మహిళలు పోషించే పాత్ర అత్యంత ముఖ్యమని, నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. అయితే ఇంకా మహిళలపై వివక్షకొనసాగు తోందని, ఆ వివక్షను పూర్తిగా నిర్మూలించడానికి పురుషులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే స్త్రీ, పురుషులిద్దరూ సమానమే అన్న భావన పిల్లల్లో పెంపొందించాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా కోర్టు ప్రాంగణంలో అందుబాటులో ఉందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నప్పటికీ కొన్ని చోట్ల మహిళలపై అఘాయిత్యాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు ఇంటి నుంచే ప్రారంభం కావాలని, ఆడపిల్లలలో ధైర్యం నింపడంతో పాటు మగపిల్లలకు మహిళలను గౌరవించడం నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలపై మానసిక వేధింపులు, లైంగిక దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు.

మహిళల హక్కుల పరిరక్షణకు, వివక్ష లేని సమాజ నిర్మాణానికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన డిబేట్ ఎలోక్యూషన్ పోటీలలో ఎస్‌కేఆర్ మహిళా కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. డిబేట్ పోటీలో ఎం.పి.వి.ఎన్. సూర్య శ్రీ ప్రథమ బహుమతి, ఎం. తేజస్విని ద్వితీయ బహుమతి, కె. దీక్షిత తృతీయ బహుమతి సాధించారు. ఎలోక్యూషన్ పోటీలో ఎం. తేజస్విని ప్రథమ బహుమతి, కె. దీక్షిత ద్వితీయ బహుమతి, ఎం.ఎన్.డి. భావాని తృతీయ బహుమతి అందుకున్నారు. విజేతలను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పీ ఆర్ ఎమ్ సి ఎమ్ హెచ్ వో వి వినూత్న, న్యాయాధికారులు, న్యాయవాదులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుపేటలో అంబరాన్నంటిన ఆగం వేడుక..





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 07.** తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట లో ఉగాది సందర్భంగా నిర్వహించే గంగాదేవి, దండు మారెమ్మ, జాలారిగంగ, పోతురాజుల జాతర మహోత్సవం నిర్వహించిన ఆగం వేడుక అంబరాన్ని అంటుంది. గ్రామంలో అమ్మవార్ల గరగలకు పుట్టింటి వారి ఇళ్ల వద్ద పాన్పులు నిర్వహించి గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో పూల వర్షాలతో అమ్మవారి ఆగం లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఆగంలో భాగంగా పూరి గుడిసెకు నిప్పండించడం, పందిపిల్ల స్పర్శతో పరగంగను సాగనంపడం శాస్త్రృత్తంగా సాగాయి. ఈ సందర్భంగా గ్రామమంతా సందడి వాతావరణం నెలకొంది. యువతి యువకులు పూల బుట్టలతో గరగ ఊరేగింపు వెంట పూలు జల్లుతూ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డప్పు వాయిద్యాలు నడుమ అమ్మవారి పూనకంతో గ్రామంలో చాలామంది ఊగిపోయారు. అమ్మవారి పూనకం వచ్చిన వారిని శాంతింప చేసేందుకు భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. ఉగాది సందర్భంగా నిర్వహించే జాతర వేడుకకు గ్రామస్తులంతా సిద్ధమయ్యారు. ఈ ఆగం కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి నగేష్, కూటమి నాయకులు పోసిన కాళీ కృష్ణ భగవాన్, శివాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇంద్ర శీను, మాజీ ఉప సర్పంచ్ నార్పి రెడ్డి దొరబాబు, కమిటీ సభ్యులు మామిడి అన్నవరం సత్యనారాయణ, పోసిన చిక్కి, వానపల్లి ఆదినారాయణలు పర్యవేక్షించారు.

## ఓటరు జాబితా మ్యాపింగ్‌పై దృష్టి సారించాలి



ఏలూరు ఇన్‌చార్జి ఆర్డీవో దేవకీ దేవి సూచనలు

**పెన్ పవర్, ఉంగుటూరు మార్చి 07:**ఉంగుటూరు మండలంలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఏలూరు ఇన్‌చార్జి ఆర్డీవో దేవకీ దేవి అధికారులను ఆదేశించారు. శనివారం ఉంగుటూరు తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ నియోజకవర్గంలో మొత్తం 2,07,077 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 1,31,677 మంది (63 శాతం) ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందని గణాంకాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రం 36లో అత్యధికంగా 77.25 శాతం మ్యాపింగ్ పూర్తవగా, పోలింగ్ కేంద్రం 21లో అత్యల్పంగా 48.08 శాతం మాత్రమే జరిగిందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత పోలింగ్ బూత్ అధికారులకు మ్యాపింగ్ పనులు వేగవంతం చేయాలని పలు సూచనలు చేశారు. అలాగే 39 సంవత్సరాల లోపు ఉన్న ఓటర్లకే మ్యాపింగ్ యాక్సెప్టెన్సీ అవుతుందని అధికారులు వివరించారు. మైగ్రేషన్ సమస్యలు, వెబ్‌సైట్‌లో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై నారాయణపురం వీఆర్వో శ్రీనివాసు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను రాతపూర్వకంగా అందజేయాలని ఆర్డీవో ఆదేశించారు.

ఈ సమావేశంలో తహసిల్దార్ ఏనుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఎలక్షన్ డీటీ పోతురాజు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రంగు సుబ్బారావు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో ఉచిత మాదిగ సామాజిక వివాహ పరిచయ సదస్సు

మార్చి 14న నిర్వహణకు ఏర్పాట్లు

**పెన్ పవర్, రాజమండ్రి మార్చి 07:**మాదిగ సమాజానికి చెందిన యువతీ యువకుల కోసం ఉచిత సామాజిక వివాహ పరిచయ సదస్సును మార్చి 14న రాజమండ్రిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండవ శనివారం ప్రభుత్వ సెలవుదినం కావడంతో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం కొనసాగనుంది.

ఈ సదస్సు ఏపీ ఎస్ ఇ బి ఇంజనీర్స్ అసోసియేషన్ గెస్ట్ హౌస్ లోని మోరంపూడి రైతు బజార్ సమీపంలో నిర్వహించబడుతుంది. వివాహం కోసం వరుడు, వధువు వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి హాజరయ్యే ఆసక్తి గల వారు గూగుల్ ఫారమ్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

https://docs.google.com/forms/d/e/1FAIpQLSfIcoSSbuIQapTz9gJsNGHbpdAfoC5WmLSZ5IAQczOKKNkTIw/viewform?uspRdialog

సమాజంలో వివాహ పరిచయాలకు సౌకర్యం కల్పించడంతో పాటు యువతీ యువకులకు సరైన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా ఈటీఎండీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి లంకా వెంకటేశ్వరరావు (కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్) సెల్: 9866360242,

మరియు పెందుర్తి సునీల్ (రోడ్లు మరియు భవనాల శాఖ) సెల్ :9160001117 సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## అడ్డతీగలవైసీపీ సీనియర్ నాయకుడు అడపా. పెద్దకాపు మృతి...



**అడ్డతీగల, పెన్ పవర్, మార్చి 07:** అడ్డతీగల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మద్దిగడ్డ జలాశయం సొసైటీ చైర్మన్ అడపా. పెద్దకాపు గుండెపోటుతో శనివారం ఉదయం మృతి చెందారు.

వారి నివాసంలో పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి. ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత.బాబు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్సీ అనంత. ఉదయభాస్కర్ మాట్లాడుతూ సీనియర్ నాయకులు అడపా. పెద్ద కాపు మరణం పార్టీకి తీరని లోటు అని, ఆయన పార్టీలో చురుకుగా ఉండే వ్యక్తిని ఆయనను కోల్పోవడం చాలా బాధాకరమని అనంత ఉదయ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, గ్రామస్తులు పాల్గొని నివాళు లర్పించారు.

## భారతీయ జనతా పార్టీ చేసే పథకాలను ప్రజల్లో తీసుకువెళ్ళాలి

నూతనంగా పదవులు స్వీకరించిన నాయకులకు హితవుపలికిన తాతాజీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 07.**భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం రూరల్ మండలం అధ్యక్షులు సమయమంతులు కాశీ విశ్వేశ్వర రావు తో కలిసి

తాడేపల్లిగూడెం రూరల్ జగ్గన్నపేటకు చెందిన పచ్చా రామకృష్ణగారు కొమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ , నీలాద్రిపురం గ్రామం నూనె రాధా కి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా , మాధవరం గంధం రామకృష్ణ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా , నీలాద్రిపురం గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కొడవటి అప్పారావు, ముళ్ళపూడి రత్నాజీకి కిసాన్ జిల్లా కిసాన్ కార్యవర్గ సభ్యులుగా , రూరల్ మండల యువ మోర్చా అధ్యక్షులుగా తమబత్తుల సత్యనారాయణ, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా షేక్ బాజ్జి, నియమితులైన సందర్భంగా తాడేపల్లిగూడెం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ & మున్సిపల్ చైర్మన్ ఈతకోట భీమ శంకరరావు ( తాతాజీ)ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు, బుర్ర పృధ్వి పాల్గొన్నారు.

## బలుసులమ్మ అమ్మవారి జాతర కు శ్రీ రాజ రాజేశ్వరి ధాన్యం వర్తక సంఘం 1,36,000 విరాళం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 07:**తాడేపల్లిగూడెం గ్రామ దేవత శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతర నిమిత్తం శ్రీ రాజ రాజేశ్వరి ధాన్యం వర్తక సంఘం తాడేపల్లిగూడెం వారు 1,36,000 రూపాయలు ను ఆలయ చైర్మన్ శ్రీ రంగం రామాంజనేయులు కు అందచేయడం జరిగినది. శాసన సభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు చేస్తూ జాతర ఏర్పాట్లను పర్యవేక్షించడం, ఆయన అమ్మవారి జాతర లో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాలని కోరుతున్నారు. ధాన్య వర్తక సంఘ సభ్యులు 25 మంది పాల్గొని అందరూ సమష్టి గా ఈ విరాళం ఇవ్వడం జరిగింది. అమ్మవారి దివ్య మంగళ కరుణా కటాక్షములు ప్రజలు అందరి పైన ఉండాలని సంఘ సభ్యులు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్త బాబు , దుగ్గనచిన్న, తాతయ్య పండు, లింగాల శేషు, అంజి బాబు, రాజారావు, నాగేశ్వరరావు, సీతయ్య, ప్రతి శ్రీను , మేడిశెట్టి శ్రీను, కుమారస్వామి, కుమార్, శ్రీను. తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పాల లో ఇథైలిన్ గ్లైకాల్ కలవడంతోనే కల్తీ జరిగి అనురియా మరణాలు

- నిర్ధారించిన ఐదు ఎఫ్ ఎస్ ఎల్ ల్యాబ్ ల పరీక్షలు
- నిందితుడు అరెస్టు, రిమాండ్
- విచారణాధికారి కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ వెల్లడి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 7:**కల్తీ పాల సంఘటనలో సేకరించిన నమూనాలను ఎఫ్ ఎస్ ఎల్, ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ ల్యాబ్ ల నుండి వచ్చిన 5 రిపోర్టులు, ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిశీలించి ఇచ్చిన తుది నివేదిక వెలుగులోకి వచ్చింది. కేసు తీవ్రత దృష్ట్యా విచారణ అధికారిగా కొవ్వూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి దేవ కుమార్ ని నియమించారు. ఈ నివేదిక ఆధారంగా చనిపోయిన బాధితులు పాలలో విషపూరితమైన "–ఇథైలిన్ గ్లై కాల్" కలిసిన కల్తీ పాలను సేవించడం వల్ల వచ్చిన అక్యూట్ రీనల్ ఫెయిల్యూర్ తో (కిడ్నీ ఫెయిల్యూర్) మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ సంభవించి చనిపోయినట్లుగా నిర్ధారించడమైనదని విచారణాధికారి కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ వెల్లడించారు.

గత నెల 16 తేదీన సరఫరా చేసిన కల్తీ పాలను త్రాగిన కొంతమందికి యూరిన్ నిలిచి పోయి, కిడ్నీ సంబంధిత సమస్యలు రావడంతో వివిధ ఆసుపత్రులలో చేరిన సంగతి తెలిసిందే . 22 తేదీన తాడి కృష్ణవేణి( 76 ) కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ నందు అనూరియా చికిత్స పొందుతూ మరణించిన తర్వాత కల్తీపాల సంఘటన వెలుగులోకి వచ్చింది. మృతురాలు తాడి కృష్ణవేణి తో పాటు మరికొందరు ఇదే సమస్యతో పలు ఆసుపత్రులలో చేరినట్లు ఒకే వ్యక్తి సరఫరా చేసిన పాలు త్రాగిన తరువాత అనారోగ్యంపాలైనట్లు తెలుసుకున్నారు. మృతురాలి కొడుకు తాడి సీతారామ య్య యిచ్చిన పిర్యాదు పై 22 వ తేదీన స్థానిక 3 టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్. 90/2026 , 194 బి ఎన్ ఎన్ ఎస్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణలో భాగంగా బాధితుల రక్త నమూనాలు, కల్తీ పాలను, పెరుగును నరసాపురంలోని అడ్డాల గణేశ్వరరావు నడుపుతున్న వరలక్ష్మి పాల కేంద్రంలోని పాలను, నిల్వకి ఉపయోగించిన ఫ్రీజర్ ను, ఇతర పదార్థాలను ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ, రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ ఇతర ల్యాబ్ లకు సేకరించిన నమూనాలు పంపించడం జరిగిందన్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో 3 కేసులలో, బొమ్మూరు పోలీస్ స్టేషన్ లో 2 కేసులలో 5 రిపోర్టు అందాయన్నారు. ఈ విచారణ లో నరసాపురం గ్రామానికి చెందిన అడ్డాల గణేశ్వరరావు ఏ గణేష్ (37) అను వ్యక్తి గత కొంతకాలంగా గ్రామ చుట్టుపక్కల 43 మంది రైతుల వద్ద పాలను సేకరించి, వాటిని తన ఇంట్లో రెండు కంటైనర్లు గల ఫ్రీజర్ లో నిలువ చేసి, తర్వాత వాటిని క్యాన్లలోకి మార్చుకొని, లాలాచెరువు, చౌడేశ్వరనగర్ , స్వరూప్‌నగర్ ప్రాంతాలలో నివాసులకి ఈ పాలను గత కొంతకాలంగా సరఫరాచేస్తున్నాడన్నారు. సుమారు 20 మంది బాధితులు ఆసుపత్రులలో చేరగా, వారిలో ఇంత వరకు 10 మంది మరణించడం జరిగిందని, మిగిలిన 11 మంది వివిధ ఆసుపత్రులలో చికిత్సపొం దుతున్నా రన్నారు.15 తేదీన పోసిన పాలు చేదుగా ఉన్నట్టుగా కొంతమంది ఖాతాదారులు గణేశ్వరరావు కి చెప్పడం జరిగిందని, కానీ గణేశ్వరరావు ఆ మరుసటి రోజు 16 న కూడా ఆ పాలను నగరంలోని వివిధ ప్రాంతాలలోని ఖాతాదారులకు సరఫరా చేసాడన్నారు. గణేశ్వర రావు ఫ్రీజర్ లీక్ అవుతున్నట్టు గమనించి, ఫ్రీజర్ ను రాజమహేంద్రవరం లోని టింకరింగ్ వర్క్ షాప్ వద్దకు తీసుకువెళ్లి, రిపేరు చేయించి లీక్ అవుతున్న కంటైనర్ కు ఫ్రీజర్ వాల్స్ కు, ఎం సీల్ అతికించడం జరిగిందన్నారు.

కల్తీ పాలు సరఫరా చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించి 10 మంది బాధితులు చనిపోవడానికి కారణమైన అడ్డాల గణేశ్వరరావు పై 9 కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపించా మన్నారు. ల్యాబ్ రిపోర్టులో పేర్కొన్న అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

## జనసేన సభ్యత్వాలకు విశేష స్పందన. ఇంచార్జ్ సువర్ణ రాజు.



**గోపాలపురం, పెన్ పవర్,, ఫిబ్రవరి 7.** జనసేన పార్టీ అధినేత కే పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. దేవరపల్లిలో సాధక్ తంగేళ్ల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ కార్యక్రమాన్ని సువర్ణరాజు శనివారం పరిశీలించారు. ఇప్పటికే వంద సభ్యత్వాలు చేయించిన గంగాధర్ ను సువర్ణ రాజు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్యులు పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. సభ్యత్వం తీసుకున్న వారితో పాటు వారి కుటుంబీకులకు ఆర్థిక భరోసా ఉంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందు చూపుతో సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలు కల్పించడం అభినందనీయం అన్నారు. జన సైనికులు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ సభ్యత్వాలను గతంలో కంటే ఎక్కువ చేయాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజానీకానికి చేస్తున్న సేవలను సైతం ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కంబాల సత్తిబాబు, మాధవరపు వెంకటేశ్వరరావు, పసుపులేటి ప్రసాద్, తంగేళ్ల గంగాధర్, దుగ్గిన లీలా గంగాధర్, కొడమంచిలి శ్రీను, అడబాల మణికంఠ సంఖ్యలో పాల్గొన్నారు.


# ప్రజలకు సేవ చేయడానికే రాజకీయం: ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 07.** ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడానికి రాజకీయాల్లో ఉండాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం 25వ వార్డుకు బొల్ల నాగ వెంకట మల్లేశ్వరరావు (మార్కెట్ పండు) చెందిన ఎస్ సి,ఎస్టి, బిసి, సామాజిక వర్గానికి చెందిన మిత్రబృందం 100 మంది ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు వైసీపీ నుంచి జనసేన లో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు జనసైనికులు కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛమైన రాజకీయాల కోసం, ఒక మంచి మార్పు కోసం జనసేన పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. జనసేన సిద్ధాంతాల పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ పెరుగుతుందని అన్నారు. యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పవన్ నిస్వార్థ రాజకీయాలకు, పరిపాలన దక్షతకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. మరో 25 ఏళ్లు ఉన్నతమైన, ఆదర్శవంతమైన రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పవన్ రాజకీయం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునే విధంగా జనసేన కృషి చేస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని అన్నారు. తాడేపల్లిగూడెంలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టామని,ప్రజలందరూ సహకరించాలని కోరారు. జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి,స్థిరంగా పనిచేయాలని ఈరోజు జనసేన,రేపు మరో పార్టీ అంటూ నిలకడలేని విధంగా వ్యవహరించొద్దని కోరారు. స్థిరంగా పనిచేసే వారికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూడి సురేంద్ర, మద్దాల మణికుమార్,పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, చాపల రమేష్, అడ్డగర్ల సూరి, బైని పాలెపు ముఖేష్, గట్టెం నాని, మలపాక చిట్టి, నల్లగంచి రాంబాబు,నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాన్ని అనుసరించాలి

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా**






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 7:**అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా పేర్కొన్నారు.

శనివారం ధవళేశ్వరం లోని ఓఎన్జిసి ఎసెట్ వర్క్ షాప్ ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని చైర్మన్ ఆవిష్కరించి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో ఛైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ నేతగా గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన ఒక మహాశక్తి అని, మహానేత విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మానవాళి కుల మతాలకతీతంగా సమాజాన్ని స్థాపించినప్పుడే అభివృద్ధి సాధ్యపడతుందని తెలిపారు.విద్య, ఉత్తమ వ్యక్తిత్వం, సమాజంలోని అసమానతలను తొలగించవచ్చని, యువత సామాజిక స్పృహతో విద్యను అభ్యసించాలనీ, దళిత యువత ఉద్యోగాలకే ఆధారపడకుండా తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను మెరుగుపరుచుకుని సంస్థలను స్థాపించి వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సెక్రెటరీ గూడే శ్రీనివాస్ మాట్లాడుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సమాజాభివృద్ధికి దోహదపడిన మేధావన్నారు.

ఛైర్మన్ సభ్యులతో కలిసి ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్, తదితర ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాటన్ బ్యారేజ్ వివరాలను జాయింట్ కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి ఎసెట్ మేనేజర్ హేమంత్ రాములు ముల్కు, అసోసియేషన్ చైర్మన్ కొమ్ము సత్యనారాయణ, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గెడ్డం సునీల్ కుమార్ బాబు, రాజకుమార్, ప్రశాంత్ కుమార్, తదితరులు, అసోసియేషన్ నాయకులు, ఓఎన్జిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతరకు రూ.25 వేలు విరాళం ఇచ్చిన రామ్ లక్ష్మణ్.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 07.** శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ వారి జాతర మహోత్సవానికి తాడేపల్లిగూడెం మండలం, వెంకట రామన్నగూడెం గ్రామానికి చెందిన పసుమర్తి రామ, లక్ష్మణ్ లు రూ.25, 000 విరాళం ఇచ్చారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా దేవస్థానం చైర్మన్ శ్రీరంగం అంజి కి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి జాతర ఎంతో వైభవం గా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. జాతర కార్యక్రమాలను దిగ్విజయంగా చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# జిల్లా లో 'ఆపరేషన్ వజ్ర ప్రహార్' పేరుతో పోలీసుల విస్తృత తనిఖీలు

**డ్రగ్స్ నివారణే లక్ష్యంగా అన్ని సబ్ డివిజన్ల పరిధిలో సోదాలు : ఎస్ పి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 7**

రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా,రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్, సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీస్ సబ్ డివిజన్లు గౌరవ డి జి పీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆద్వర్యములో జరిగాయి. ఈ మెగా ఆపరేషన్‌ను సంబంధిత సబ్ డివిజన్‌లలో డిఎస్పీ అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, నివాసాలు, లాడ్జీలు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు.

ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 155 మంది పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 255 మంది వ్యక్తులను తనిఖీ చేయడం జరిగింది. సరైన పత్రాలు లేని 70 వాహనాలను గుర్తించి వాటిని సీజ్ సారు రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను వారి ఇళ్ల వద్ద స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచూతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా , సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టమన్నారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రధాన లక్ష్యమన్నారు.

## నిడిగట్ల సర్పంచ్ బరిలో 'వల్లభశెట్టి శేషు'..




శేషు కు జై కొడుతున్న నిడిగట్ల జనసైనికులు..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 7:**రాబోయే పంచాయతీ ఎన్నికలకు నిడిగట్ల గ్రామం నుండి వల్లభ శెట్టి శేషు బరిలో ఉంటారని నిడిగట్ల జనసేనకులు తెలియపరిచారు. రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆశీస్సులు ఆయనకు ఉన్నాయని ఎమ్మెల్యే భక్తులు బలరామకృష్ణ యువతకు జై కొడతారని యువ నాయకులు శేషుకి నిడిగట్ల జనసేనకులు ఉత్సాహంగా ఉన్నారు. గ్రామంలోని యువత, పెద్దల మద్దతుతో బరిలోకి దిగుతున్నట్లు ఆయన సహితులు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీరు మరియు విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని శేషు మీద జనసేన సైనికులు నమ్మకం ఉంచారు.

# పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి




- అంగన్‌వాడీ కేంద్రాలకు పరికరాల పంపిణీ
- నీతిఆయోగ్ అవార్డు నిధులతో పంపిణీ కార్యక్రమం


**గంగవరం, పెన్ పవర్, మార్చి 7 :** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే ఐదు సంవత్సరాలలోపు పిల్లల ఆరోగ్య విషయంలో అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని జడ్పిటిసి బేబీ రత్నం ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. గంగవరం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం నీతిఆయోగ్ అవార్డు నిధులతో పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం సీడీపీఓ కార్యాలయంలో నిర్వహించారు. నీతిఆయోగ్ నిర్వహించిన "యూజ్ కేస్ చాలెంజ్ ఫర్ స్టేట్స్" పోటీలో గంగవరం మండలం అప్రిషియేషన్ అవార్డు సాధించింది. ఈ అవార్డు కింద లభించిన రూ. 1 లక్ష నిధులను ఉపయోగించి మండలంలోని ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన పరికరాలను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల పోషక స్థితిని గుర్తించడానికి ఉపయోగపడే గ్రోత్ మానిటరింగ్ చార్ట్స్ (స్టంటింగ్, వేస్టింగ్, అండర్‌వెయిట్ సూచికలు) తో పాటు పిల్లల కోసం ప్లేట్లు, కప్పులు, స్పూన్లు, నిద్ర కోసం మ్యాట్లు అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేశారు. అలాగే అంగన్‌వాడీ వర్కర్లకు గ్రోత్ మానిటరింగ్ చార్ట్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పిల్లల ఎదుగుదలను నమోదు చేసే విధానం, పోషకాహార లోపాలను గుర్తించే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా అంగన్‌వాడీ వర్కర్లు పిల్లల ఆరోగ్య పరిస్థితిని మరింత సమర్థవంతంగా పర్యవేక్షించగలరని అధికారులు తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు సమగ్ర అభివృద్ధిని మెరుగుపరచడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుచరిత ఆదిలక్ష్మి, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రతినిధి ఎల్. హేమ మాధురి ఐసిడిఎస్ సూపర్వైజర్లు కుమారి, సీత , మండలంలోని 55 అంగన్వాడి కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోరంట్ల కార్యాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 7 :** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ఉనికిని, ప్రతిభను చాటుకోవడంతో పాటు వివిధ రంగాలను శాసిస్తున్నారని రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి అన్నారు. శనివారం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం గోరంట్ల కార్యాలయం వద్ద అంతర్జాతీయ జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మజ్జి పద్మావతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆసందర్భంగా మజ్జి పద్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. సమాజంలో ఎన్నో ఆటుపోట్లు, అవాంతరాలను ఎదుర్కొంటూ, కుటుంబ భారాన్ని పిల్లల్ని ఉన్నత స్థానాల్లో నిలబెట్టి పదిమందికి ఆదర్శంగా ఉంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రూరల్ మండల తెదేపా అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ ప్రసాద్ మహిళా మాతృమూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దండమూడి ప్రమీల, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, పిల్ల తనుజ, పత్తి మంగ, బైరెత్తి సరోజినీ దేవి, వాసుపల్లి అనంతలక్ష్మి, కోటిపల్లి అమ్ములు, వెంకటలక్ష్మి, బండి నాగమణి, రామోజీ గౌరి, సుబ్బయ్యమ్మ, పాలపర్తి రత్నం, బమ్మిడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కడియం జడ్పీ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ సువర్ణ వేణికి పౌర సన్మానం.



**గోకవరం పెన్ పవర్ మార్చి 07:--** మనం ఏ వృత్తి లో ఉన్న సమాజసేవ మన వంతు బాధ్యతగా నిర్వర్తించాలని తూర్పుగోదావరిజిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బూసి సువర్ణవేణి అన్నారు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపాలెంలో శుక్రవారం జరిగిన మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షురాలు జి అర్చన అధ్యక్షతన జరిగిన సమావేశానికి మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాస్, కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కె రాజమాణిక్యం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ అనేకమంది ప్రముఖులు హాజరైన సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బూసి సువర్ణవేణి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ సమాజం కోసం చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా పౌర సన్మానం చేశారు. డాక్టర్ బూసి సువర్ణ వేణి తూర్పుగోదావరి జిల్లాలోని కడియం జడ్పీ హైస్కూల్ ప్లస్ స్కూల్ అసిస్టెంట్ గా ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తూన్నారని డాక్టర్ సువర్ణవేణి చేస్తున్న సర్వీసింగ్ గుర్తించి మానవ హక్కుల ఫౌండేషన్ లో బాధ్యతగల పదవితో తన సర్వీస్ కి తగిన గుర్తింపు వచ్చేవిధంగా మా ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తామని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాస్ అన్నారు. అనంతరం డాక్టర్ సువర్ణవేణి ని సాలువ కప్పి పూలమాలవేసి పౌర సన్మానం చేశారు. ఈ మానవ హక్కుల దినోత్సవం లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది మహిళా ప్రముఖులు హాజరయ్యారుద

# మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం. అన్నవరం



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 7.** రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని టిడిపి సీనియర్ నాయకులు, సమాజ సేవకుడు కొర్లపాటి అన్నవరం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మండలంలోని పెద్దాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకి పోసియ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎక్స్ అఫీషియో సభ్యులు అన్నవరం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ పూజించబడతారో అక్కడ సర్వ సుఖాలు, సంతోషాలు ఉంటాయన్నారు. ప్రేమని పంచేవారు బిడ్డల లను పెంచేవారు మాతృమూర్తి లేనని కొనియాడారు. అటువంటి మహిళలకు ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ అంతా అశుభం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించి వారి నుంచి ఆశీర్వాదాలు పొందాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ మహిళలకు ఎన్నో పథకాల ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడం అభినందనీయం అన్నారు. నేడు స్త్రీలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి చదువుల్లో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. విద్యను అందించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి , పాఠశాలకుమంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నవరం కోరారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయురాలు జి. రత్నమని, ఎస్ఎంసి వైస్ చైర్మన్, వంట ఏజెన్సీ నిర్వాహకులు, పారిశుద్ధ్య మహిళ కార్మికులను అన్నవరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సనపల రాజశేఖర్, సీఆర్పీ కొయ్య నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 13 న ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర "రచ్చబండ" కార్యక్రమం

జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్






**గోకవరం పెన్ పవర్ మార్చి 07:--** ఈనెల 13వ తేదీ న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జగ్గంపేట నియోజకవర్గం పర్యటించనున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మారోతి శివ గణేష్ తెలిపారు. శనివారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉపాధి హామీ రచ్చబండ అనే కార్యక్రమంతో ప్రజల్లోకి వస్తున్న ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టిన రచ్చబండ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ జగ్గంపేట నియోజకవర్గంలోని కాట్రాళ్లపల్లి గ్రామంలో రచ్చబండ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత 2 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని ఎక్కడికక్కడే మట్టి మాఫియా భూమాఫియాలు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. 60 శాతం కేంద్ర నిధులు ఇచ్చే వీబీ గ్రామ్ చట్టం వద్దు. 100% కేంద్ర నిధులు ఇచ్చే మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ పథకాన్నె కొనసాగించాలని రాష్ట్రవ్యాప్తంగా రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకు ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, రాజన్న ముద్దుబిడ్డ శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి చేపట్టిన పరిశీలించారు. ఈ సందర్భంగా మాదేపల్లి సత్యానంద రావు, పిసిసి సభ్యులు జగ్గంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ఏపీ సి సి జనరల్ సెక్రెటరీ డాక్టర్ నక్క సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బ్లాక్ వన్ అధ్యక్షులు చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గొంప కొండబాబు యాదవ్, కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యటి సూర్యప్రకాష్ రావు, డిసీసీ ఉపాధ్యక్షులు కొప్పన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్యాడ్లు వితరణ



**కూనవరం, పెన్ పవర్, మార్చి 7.** దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నందు 45 మంది విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లను బిజెపి సీనియర్ నాయకులు నోముల రామారావు అందించారు. ఈ సందర్భంగా నోముల రామారావు, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చింతూరు డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని అన్నారు. పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన మీ ఊరికి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమంత్ గాంధీ, బుడుగుల బద్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిచ్చడి అప్పారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నాన్ ట్రైబల్స్‌కు హక్కులు ఇవ్వొద్దు



**గంగవరం, పెన్ పవర్, మార్చి 7:** ఏజెన్సీ ప్రాంతాల్లో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నాన్ ట్రైబల్స్‌కు హక్కులు కల్పించడాన్ని ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా వ్యతిరేకించింది. శనివారం గంగవరం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్‌కు హక్కులు కల్పించవద్దని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని, 1/70 చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ భూములను ఆక్రమిస్తున్న నాన్ ట్రైబల్స్‌పై క్రిమినల్ కేసులు, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్, నాయకులు కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండలరావు, మడకం శివ, కలుముల ప్రసాద్ దొర తదితరులు పాల్గొన్నారు.

# గాదెలపాలెంలో 40 లక్షల వ్యాయంతో డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ



**గోకవరం పెన్ పవర్ మార్చి 07:--** మండలంలోని గాదెలపాలెం గ్రామంలో పల్లె పండుగ పథకంలో భాగంగా 2. 0 నిధుల నుండి ఎంతో కాలంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందని వాటి నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందని గాదెలపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకుడు భూపతిపాలెం రెసిడెన్షియల్ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గల్లా రాము ( రామచంద్ర రావు )తెలిపారు. శుక్రవారం గ్రామంలోని ఎంపీటీసీ సభ్యులు గల్లా కృష్ణ మరియు పంచాయతీ వార్డు మెంబర్లతో సహా కలిసి కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ 40 లక్షల రూపాయలు నిధులు ఇచ్చరని అ నిధులతో డ్రైనేజీ నిర్మాణాల చేపడుతున్నామని నిరంతర ప్రజల మనిషిగా ప్రజా అవసరాలైన డ్రైనేజ్ మరియు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సహకరించాలని శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లగానే మంజూరు చేసినందుకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# అంతా ఫీల్ గుడ్ కాదా..

**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలో గత కొంతకాలంగా సాగుతున్న రాజకీయ వివాదాలకు ఎట్టకేలకు తెరపడింది. కొలికపూడితో మంతెన సత్యనారాయణ రాజు భేటీ అయి, పార్టీలో దీనిపై ఉన్న సీరియస్ నెస్, రాజకీయంగా కలిగే నష్టాలను చర్చించారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి మధ్య కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించారు. అనంతరం ఈ వివాదాలపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పందించారు. తిరువూరులో నియోజకవర్గంలో నెలకొన్న విభేదాలన్నీ ముగిసినట్లేనని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పరిణామాలు పార్టీ ప్రతిష్టకు ఏవైనా ఇబ్బందులు కలిగించి ఉంటే తాను చింతిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు మళ్లీ రిపీట్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.అధికార ప్రోటోకాల్, పరస్పర గౌరవం గురించి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవాన్ని ఖచ్చితంగా ఇస్తానని, అదే సమయంలో ఆయన నుంచి కూడా తాను అదే గౌరవాన్ని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులం కార్డును వాడటం తన అభిమతం కాదని, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన ప్రాణాలకు ముప్పు ఉందని గురువారం ఆరోపించారు. నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కళ్యాణోత్సవం సందర్భంగా జరిగిన ఘటనను ఉటంకిస్తూ, తనపై దాడి చేసి చంపేందుకు పక్కా ప్రణాళిక జరిగిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ కార్యాలయం నుంచే మధ్యాహ్నం నుండి జనాన్ని సమీకరించాలని ఆదేశాలు వెళ్లాయని, తనను లక్ష్యంగా చేసుకుని ఈ కుట్ర పన్నారని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ అధిష్టానం స్పందించింది. ఇది వ్యక్తిగతంగానే కాదు, పార్టీకి నష్టం కలిగిస్తుందని.. విభేదాలు మంచిది కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.రక్షణ కల్పించాల్సిన పోలీసు యంత్రాంగం తీరుపై కూడా ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిఘా వర్గాల ద్వారా తన గన్ మెన్‌కు ముందస్తు హెచ్చరికలు అందినప్పటికీ, తనకు కనీసం ఒక అదనపు కానిస్టేబుల్‌ను కూడా భద్రతగా కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. నెమలి వేణుగోపాల స్వామి ఆలయ కళ్యాణం సమయంలో కరెంట్ తీసివేసి చీకట్లో తనపై దాడి చేయాలని ప్లాన్ చేశారని, అయితే పోలీసులు అందుకు నిరాకరించడం వల్ల ప్రమాదం తప్పిందని తనకు సమాచారం ఉందని ఆయన వెల్లడించారు.తన కారు అద్దాలు పగలగొట్టి, టైర్ల గాలి తీసి తనను అడ్డుకుని భౌతిక దాడి చేయాలని చూశారనే స్పష్టమైన ఆధారాలు తన వద్ద ఉన్నాయని కొలికపూడి శ్రీనివాసరావు మీడియాతో చెప్పారు. ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి కూడా తనకు భద్రత కల్పించడంలో వైఫల్యం చెందడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు తిరువూరు నియోజకవర్గంలో రాజకీయ ఉత్కంఠను మరింత పెంచాయి.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విజయవాడ విద్యాధరాపురం లో దారుణం

### మూడు సంవత్సరాల పాప పై యాసిడ్ పోసిన స్కూల్ టీచర్

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**విజయవాడ: పెన్ పవర్:** విజయవాడ విద్యాదారపురం నేషనల్ ప్లే స్కూల్ లో టీచర్ చేసిన నిర్వాకం ఆలస్యంగా బయటపడింది. ఫిబ్రవరి 23 వ తారీకు పాపను నేషనల్ స్కూల్ దగ్గరపాపను తల్లీ దింపింది. కాసేపటికి స్కూల్ నుంచి పాప బాతురూమ్ లో పడిపోయింది అని తల్లి కి ఫోన్ వచ్చింది. వెంటనే పాప తల్లీ, అక్క స్కూల్ కి వచ్చి ఏడుస్తూ ఉన్న పాపని హాస్పిటల్ కి తీసుకువెళ్లారు . పాపను హాస్పిటల్ కు తీసుకువెళ్తే నిజాలు బయటపడ్డాయి. తల్లిదండ్రులు స్కూల్ దగ్గర కు వెళ్లి స్కూల్ యజమానాన్ని గట్టిగా అడుగగా నిజం స్కూల్ యాజమాన్యం ఒప్పుకుంది. హాస్పిటల్ లో బిల్లు కట్టి చేతులు దులుకుకుంది. తరువాత కొంత డబ్బులు ఇచ్చి రాజీకి రమ్మని స్కూల్ యాజమాన్యం చెప్పింది. తల్లిదండ్రులు ఒప్పుకోవకపోవడం తో బెదిరింపులకు దిగింది. ఈ విషయాలు బయటకు చెప్తే మీ అంతుచుస్తాను అంటూ ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు వార్నింగ్ ఇచ్చారు. డీసీపీ తమ చుట్టం అంటూ తల్లిదండ్రులకు బెదిరించారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ కూతురిపై ఇంత కూరాత్మకంగా గాయపరిచిన వారిని శిక్షించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## గ్యాస్ ధరల పెంపు

**న్యూఢిల్లీ: పెన్ పవర్:** అమెరికా ఇరాన్ యుద్ధం ప్రభావం మన దేశంపై ప్రభావం గట్టిగానే పడుతోంది. అంతర్జాతీయంగా ముడిచమురు రవాణాకు ఆటంకం ఏర్పాడిన నేపథ్యంలో దేశంలో చమురు ధరల పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది.. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. తక్షణం కొత్త రెట్లు అమలులోకి రానున్నాయి. కమర్షియల్ సిలిండర్ ధర రూ.115, వంట గ్యాస్ ధర రూ.60 పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించింది. హైదరాబాద్ లో వంటగ్యాస్ సిలిండర్ ధర పెంపు తర్వాత రూ.965 గా ఉంటుంది. ఉజ్వల స్కీమ్ సిలిండర్ ధర విషయంలో ఎలాంటి మార్పు ఉండదని కేంద్రం తెలిపింది. పెట్రోల్ డీజిల్ ఇతర గ్యాస్ ధరలు కూడా పెరిగే అవకాశముంది.. దేశంలో చమురు నిల్వలు ఇరవై రోజుల్లో అడుగంటే పరిస్థితి ఉందని సమాచారం.

## కమలం చేతికి బీహార్..

**పాట్నా, మార్చి 7, పెన్ పవర్:** బిహార్‌లో రాత్రికి రాత్రి రాజకీయం మారిపోయింది. పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకరారం చేసి 21 ఏళ్లుగా బిహార్‌కు దశ దిశ నిర్దేశించిన నితీశ్‌కుమార్ రాజకీయం రాష్ట్రంలో ముగిసింది. రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. మార్చి 5న నామినేషన్ వేశారు. నితీశ్‌కుమార్ ఢిల్లీ రాజకీయాలకు వెళ్లనున్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు అన్న చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రిగా ఆయన పూర్తికాలం ఉంటారని ఎన్నికల సమయంలో ప్రచారం చేశారు. కానీ 5వ తేదీన నితీశ్‌కుమార్ ట్విట్టర్‌లో ఒక పోస్టు పెట్టారు. రాజ్యసభకు నామినేసన్ వేస్తున్నట్లు పేర్కొన్నారు.మార్చి 4న వన్ ఆన్ మాల్ భవనంలో జరిగిన కీలక సమావేశం నితీశ్ నిర్ణయానికి మూలం. కేంద్ర మంత్రులు సంజయ్ ఝా, రామ్‌నాథ్ ఠాకూర్, విజయ్ కుమార్ చౌహాన్, బిజేంద్ర యాదవ్ పాల్గొన్నారు; అమిత్ షా ఫోన్‌లో చేరి ఆరోగ్యం, పరిపాలనా సవాళ్లపై చర్చించారు. ఇటీవల ఆయన వ్యవహార శైలి మార్పు, మతి సమస్యల ప్రచారం, ఐఏఎస్ అధికారుల ప్రభావం ప్రజల్లో అసంతృప్తి తెచ్చాయి. మార్చి 5న ఎక్స్ పోస్ట్‌లో రాజ్యసభ ప్రయాణాన్ని ప్రకటించారు.నితీశ్ కుమారుడు 40 ఏళ్ల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ నిశాంత్ కుమార్‌ను ఉపముఖ్యమంత్రిగా చేసి పార్టీ ఐక్యత కాపాడాలని జేడీయూ వర్గాలు భావిస్తున్నాయి. రాజకీయ అనుభవం లేనప్పటికీ, తండ్రి వెంట తిరుగుతూ క్రమంగా ప్రజాధరణ సంపాదించాలని ప్రణాళిక. కుటుంబ పాలనకు వ్యతిరేకత ఉన్నా, పార్టీ స్థిరత్వం కోసం ఈ దీర్ఘకాల ప్రణాళిక రూపొందుతోంది. జేడీయూ శ్రేణులు నిశాంత్ ప్రజాధరణ లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇక బీజేపీ ఖాతాలో మరో రాష్ట్రం రాబోతోంది. ప్రస్తుత ఉపముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి (నితీశ్ సమాజిక వర్గనేత), నిత్యానంద రాయ్ యాదవ్, దిలీప్ సైస్వాల్, విజయ్ కుమార్ సిన్హా సీఎం అవకాశాల్లో ముందున్నారు. బీజేపీ ఆధారంతో జేడీయూ మద్దతు ప్రభుత్వ ఏర్పాటుకు దారితీస్తుంది. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఇది నితీశ్ స్వచ్ఛంద నిర్ణయమని, భవిష్యత్ ప్రభుత్వానికి ఆయన మార్గదర్శకత్వం ఉంటుందని తెలిపారు. రాజ్యసభ స్థానం జేడీయూ ప్రభావాన్ని కొనసాగిస్తుందని ఆశ.అసెంబ్లీలో 249 స్థానాల్లో బీజేపీ 89, జేడీయూ 86, రామ్ విలాస్ పాశ్వాన్ పార్టీ 19, ఆర్ఎల్‌జేపీ 4 సాధించాయి. ఆర్ఎల్‌జేపీ బీజేపీలో విలీనం ప్రణాళిక ఆర్‌జేడీ చీల్చే అవకాశాన్ని అడ్డుకుంటుంది. ఈ మలుపుతో బీజేపీ మరో రాష్ట్రంలో సీఎం పదవి సాధించనుంది. రోహిణి ఆచార్యలు నితీశ్‌ను బీజేపీ 'కీలుబొమ్మ'గా విమర్శిస్తూ, మిత్రద్రోహానికి మూల్యం చెల్లించారని ఆరోపించారు. ఈ పరిణామం బీజేపీ బలోపేతానికి జేడీయూ బలహీనతకు దారితీస్తోంది.

## 14 దేశాలకు పాకిన యుద్ధం

**న్యూయార్క్, మార్చి 7, పెన్ పవర్:** మిడిల్ ఈస్ట్‌లో అమెరికా పెట్టిన చిచ్చు క్రమంగా రగులుతోంది. మొదట ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దాడులతో యుద్ధమ మొదలైంది. తొలిరోజే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా మట్టుబెట్టడంతో ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. అయితే ఈ దాడులు ఇజ్రాయెల్‌తోపాటు అమెరికా బేస్‌లు ఉన్న గల్ఫ్ దేశాలపై వైమానికి దాడులు చేసింది. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, ఓమన్, టర్కీ తదితర దేశాలపై ఇరాన్ మిస్సైల్ దాడులు చేస్తోంది. యుద్ధం ప్రారంభించి ఏడు రోజులైంది. మూడు దేశాలతో మొదలైన యుద్ధం ఇప్పుడు 14 దేశాలకు విస్తరించింది. ఇప్పుడు ఇరాక్, కువైట్, యూఏఈ, బహ్రెయిన్, ఖతర్, జోర్డాన్, అజర్‌బైజాన్, ఒమాన్, సౌదీ అరేబియా, లెబనాన్, సైప్రస్ వంటి 14 దేశాలను యుద్ధం చుట్టుముట్టింది.చర్చలు లేకపోవడంతో యుద్ధం ఇప్పట్లో ముగిసే సూచనలు కనిపించడం లేదు. రష్యాఉక్రెయిన్ యుద్ధంలాగా ఈ ఘర్షణ కూడా సంవత్సరాలు పట్టే అవకాశం కనిపిస్తోంది. ఇరాన్ యుద్ధం విస్తరించేందుకు అమెరికా అనుకూల దేశాలపై దాడులు చేస్తుంది. మరోవైపు అమెరికాఇజ్రాయెల్ ఇరాన్‌ను వీలైనంత త్వరగా కట్టడికి ప్రయత్నిస్తున్నాయి. ఇరాన్‌కు ప్రాక్సీ దళాలు (హిజ్బుల్లా, హౌతీలు) దీర్ఘకాల పోరాటానికి అనుకూలం. అమెరికా, ఇజ్రాయెల్ ఆధునిక ఆయుధాలతో పైచేయి సాధిస్తున్నా, ప్రాంతీయ మద్దతు బలహీనత కలిగిస్తోంది. చైనా కూడా ఇరాన్ సార్వభౌమాధికారం కాపాడతామని ప్రకటించింది. దీంతో చైనా కూడా యుద్ధ రంగంలోకి దిగే అవకాశాలు ఉత్కంఠ రేపుతున్నాయి.ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న రష్యా, వాణిజ్య భాగస్వామి చైనా రంగంలోకి దిగితే పరిస్థితి ప్రపంచ యుద్ధ స్థాయికి చేరుకుంటుంది. రష్యా డ్రోన్‌లు, మిస్సైల్ సాంకేతికత ఇచ్చి ఉక్రెయిన్ మోడల్‌ను పునరావృతం చేయవచ్చు. చైనా ఆర్థిక ఒత్తిడి, ఓసియాన్ మార్గాల్లో జోక్యం చేస్తే అమెరికా శక్తి విభజన అవుతుంది. ఇది నాటో, అరబ్ మిత్రుల మధ్య వైరుధ్యాలను పెంచుతుంది.తక్షణ శాంతి ఒప్పందాలు లేకపోతే యుద్ధం రెండేళ్లు కొనసాగవచ్చు. ఐరోపా, ఐక్యరాష్ట్ర సమితి మధ్యవర్తిత్వం జరిగితే మాత్రమే మొదటి దశలో ఆగిపోతుంది. ఆర్థిక సంక్షోభాలు, ఆంతరిక అశాంతి ద్వారా కూడా యుద్ధం ఆగే అవకాశం ఉంది. అయితే, ప్రాంతీయ అస్థిరత భవిష్యత్ దశాబ్దాల్లో కొనసాగుతుంది.

# ఏపీ లిక్కర్ స్కామ్

### 3500 కోట్ల నష్టం..440 కోట్ల జప్తు



**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో రూ.441.63 కోట్ల విలువైన చర, స్థిర ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది. కేశిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలు, బూనేటి చాణక్య, వాసుదేవ రెడ్డి బంధువులు, ఇతర వ్యక్తులు, సంస్థలకు చెందిన ఆస్తులను మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం స్వాధీనం చేసుకుంది. జప్తు చేసిన ఆస్తుల్లో బ్యాంకు నిల్వలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రాష్ట్ర సీఐడీ నమోదు చేసిన కేసును ఆధారంగా చేసుకుని ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. మద్యం విధానంలో అవకతవకల వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.4,000 కోట్ల నష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.2019కి ముందు రాష్ట్రంలో మద్యం వ్యాపారం పారదర్శకంగా, సాఫ్ట్‌వేర్ ఆధారిత వ్యవస్థ ద్వారా నడిచేది. కొనుగోలు నుంచి విక్రయాల వరకు ప్రతి దశను డిజిటల్‌గా నమోదు చేసేవారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం రిటైల్ మద్యం దుకాణాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సమయంలో ఆటోమేటెడ్ వ్యవస్థను నిలిపివేసి మాన్యువల్ విధానాన్ని అమలు చేసినట్టు దర్యాప్తులో బయటపడిందని పేర్కొంది. దీంతో సరఫరా ఆర్డర్లు జారీ చేసే విషయంలో అధికారులకు విస్తృత స్వేచ్ఛ లభించిందని ఈడీ తెలిపింది.మాన్యువల్ విధానాన్ని ఉపయోగించి మార్కెట్‌లో ఉన్న కొన్ని ప్రముఖ మద్యం బ్రాండ్లను పక్కన పెట్టారని దర్యాప్తులో తేలింది. అదే సమయంలో కొందరు ఇష్టమైన బ్రాండ్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సరఫరా ఆర్డర్లు మంజూరు చేసినట్టు వెల్లడైంది. అదే పేర్లతో పోలి ఉండే కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టి వాటి ధరలను కృత్రిమంగా పెంచారని ఈడీ పేర్కొంది. దీంతో డిస్టిలరీలకు అధిక లాభాలు వచ్చి అవి లంచాల రూపంలో తిరిగి సిండికేట్ సభ్యులకు చేరినట్టు వెల్లడయింది.సరఫరా ఆర్డర్లు పొందేందుకు డిస్టిలరీలు ఒక్కో కేసు ధరలో 15 నుంచి 20 శాతం వరకు కిక్‌బ్యాక్‌లు చెల్లించాల్సి వచ్చిందని దర్యాప్తులో తేలింది. చెల్లించేందుకు నిరాకరించిన తయారీదారులపై ఒత్తిడి తెచ్చి చెల్లింపులు నిలిపివేయడం, ఆర్డర్లు తిరస్కరించడం వంటి చర్యలు తీసుకున్నట్టు వెల్లడైంది. ఈ వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని దాచేందుకు ఎన్‌క్రిప్టెడ్ వాయిస్ కాల్స్, సిగ్నల్ వంటి యాప్‌లను ఉపయోగించినట్టు ఈడీ తెలిపింది. ఇందులో బూనేటి చాణక్య , ముప్పిడి అవినాష్ అలియాస్ సుమిత్, మహ్మద్ సైఫ్ వంటి వారు కీలక పాత్ర పోషించినట్టు పేర్కొంది.కేశిరెడ్డి రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని సిండికేట్ రాష్ట్రంలో మద్యం కొనుగోలుపంపిణీ వ్యవస్థను ప్రభావితం చేసి బహుకోట్ల కుంభకోణం నిర్వహించినట్టు ఈడీ పేర్కొంది. ఇూాాదీజూ కొనుగోలు ప్రక్రియలో జోక్యం చేసి రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.3,500 కోట్ల నష్టం కలిగించినట్టు దర్యాప్తులో తేలింది. సిండికేట్ సభ్యులు కిక్‌బ్యాక్‌ల రూపంలో సుమారు రూ.3,500 కోట్ల వరకు వసూలు చేసినట్టు గుర్తించింది.కొన్ని డిస్టిలరీలను నియంత్రణలోకి తీసుకుని వాటి ద్వారా అక్రమ ఆదాయం సృష్టించినట్టు ఈడీ తెలిపింది. అదాన్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్, లీలా డిస్టిలరీలు, యూ.వి. డిస్టిలరీలు వంటి సంస్థలకు అధిక వ్యాపారం కల్పించినట్టు పేర్కొంది. మద్యం రవాణా టెండర్‌ను సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించి గతంతో పోలిస్తే ఎక్కువ ధరలు చెల్లించినట్టు కూడా వెల్లడించింది. ఆ కాంట్రాక్టు ఆదాయంలో కొంత భాగాన్ని ఇతర సంస్థల ద్వారా మనీలాండరింగ్ చేసినట్టు గుర్తించింది.కొన్ని డిస్టిలరీలు ముడిసరుకు, ప్యాకేజింగ్ సరఫరా పేరుతో కల్పిత కంపెనీలను ఉపయోగించి నిధులను నగదుగా మార్చినట్టు ఈడీ తెలిపింది. ఈ అక్రమ నిధులను భూములు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టడం వంటి మార్గాల్లో పెట్టుబడిగా మార్చినట్టు వెల్లడించింది. ఇందుకోసం ఈశాన్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఈడి ఎంటర్‌టైన్‌మెంట్, యూని కార్పొరేట్ సొల్యూషన్స్, ట్యాగ్ డెవలపర్స్ వంటి సంస్థలను వినియోగించినట్టు తెలిపింది.కొనుగోలు, సరఫరా విధానాలను ప్రభావితం చేసి సిండికేట్ నెలకు సుమారు రూ.100 కోట్ల వరకు అక్రమ ఆదాయం పొందినట్టు దర్యాప్తులో తేలింది. ఈ నగదు కిక్‌బ్యాక్‌లను హైదరాబాద్‌లోని వివిధ ప్రదేశాల్లో నిల్వ ఉంచినట్టు కూడా గుర్తించింది.ఇప్పటివరకు దర్యాప్తులో రూ.1,048.45 కోట్ల మనీ ట్రైల్ గుర్తించినట్టు ఈడీ వెల్లడించింది. ఇందులో నగదు, బంగారం రూపంలో చెల్లించిన కిక్ బ్యాక్ లు, డిస్టిలరీల నియంత్రణ, మద్యం రవాణా ద్వారా వచ్చిన లాభాలు ఉన్నాయి.ఈ అక్రమ ఆదాయంతో ఆస్తులు కొనుగోలు చేసి వ్యక్తిగత లాభాల కోసం వినియోగించినట్టు తేలింది. కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.

# పెళ్లిళ్లు..ఓదార్పులేనా....

**కడప, మార్చి 7, పెన్ పవర్:** గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా వెళ్లి బాధితుల్ని పరామర్శించేవారు. కానీ ఇప్పుడు ఆయన రూట్ మారిపోయింది. ఘోర విషాదాలు జరిగినా పట్టించుకోవడం లేదు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఓదార్చడానికి పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. పార్టీ నేతలు అరెస్టు అయితే యాత్రగాతో వెళ్లి పరామర్శలు చేస్తున్నారు. అదికూడా కొంత మంది కే. మిగిలిన వారిని ఇంటికి పిలిపిచుకుని ఓదారుస్తున్నారు. ఇక ప్రజాసమస్యలు.. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మాత్ర అసలు వెళ్లడం లేదు. ఈ నెలలో రెండు, మూడు ఘోర విషాదాలు ఏపీలో జరిగాయి. ఒకటి కల్తీ పాల విషాదం, రెండు బాణసంచా విషాదం. ఉత్తరాధ్రలో డయోరియా వల్ల కూడా కొంతమంది చనిపోయారు. సాధారణంగా ఇలాంటివి జరిగినప్పుడుప్రతిపక్ష పార్టీలు హడావుడి చేస్తాయి. కానీ జగన్మోహన్ రెడ్డి అసలు పట్టించుకోలేదు జగన్ పరామర్సలు చేస్తారని వైసీపీ వర్గాలు అనుకున్నా.. ఈ వారం ఆయన పెళ్లిళ్లకు మాత్రమే పరిమితమయ్యారు. గత రెండేళ్లుగా జగన్ చేస్తున్నది ఇదే. వైసీపీ ఓడిపోయిన తర్వాత జగన్ రాజకీయం పూర్తిగా విజిటింగ్ ప్రొఫెసర్ తరహాలో జరుగుతోంది. వారానికి మూడు, నాలుగు రోజులు మాత్రమే తాడేపల్లిలో ఉంటున్నారు. బుధవారం వచ్చి శుక్రవారం బెంగళూరుకు వెళ్లిపోతున్నారు. ఈ సమయంలో ఓ ప్రెస్మీట్ లేకపోతే పార్టీ నేతలతో సమావేశం సందర్భంగా మాట్లాడి ఆ వీడియోలను విడుదల చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లిన సందర్భాలు తక్కువ. ఓ సారి చిత్తూరులో మామిడి రైతులకు సంఘీభావం తెలిపేందుకు

వెళ్లారు. ఆ తర్వాత పార్టీ నేతల ఇళ్లకు పరామర్శలకే వెళ్లారు. జగన్మోహన్ రెడ్డి తన పర్యటనలను ఎక్కువగా రాజకీయ కారణాలకే పరిమితం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత జగన్ వైఖరిలో స్పష్టమైన మార్పు వచ్చిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు తిరస్కరించారన్న భావనలో జగన్ ఉన్నారని .. ఆ అసంతృప్తి ఆయనలో ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే జగన్ స్వయంగా తనకు నలభై శాతం ఓటు బ్యాంక్ ఉందని చెబుతూ ఉంటారు. ఆ కోణంలోనే ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన ప్రతిపక్ష హోదాలో ఉండి కూడా, ఆయన కేవలం ప్రెస్ నోట్లు, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం కావడం పార్టీ క్యాడర్ ను అసంతృప్తికి గురి చేస్తోంది. అయితే వైసీపీ పెద్దలు మాత్రం మరో విధంగా స్పందిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులపై కేసులు బనాయిస్తోందని, వారిని కాపాడుకోవడమే ప్రస్తుతానికి ప్రాధాన్యత అని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. 2019లో గెలిచిన దగ్గర నుండే జగన్ జనంతో నేరుగా మమేకం అవ్వడం తగ్గించారనే విమర్శలు ఉన్నాయి. ఉన్నాయి. ఇప్పుడు ఓడిపోయిన తర్వాత కూడా

అదే ధోరణి కొనసాగించడం రాజకీయంగా ఆత్మహత్యాసదృశ్యమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఒకప్పుడు ఓదార్పు యాత్ర పేరుతో ఊరూరా తిరిగిన జగన్, ఇప్పుడు అదే ప్రజలు కష్టాల్లో ఉంటే వెళ్లడానికి వెనకాడుతుండటం

ఆయన ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది. అయితే జగన్ మూడేళ్ల పాటు ప్రజా సమస్యలను పట్టించుకోకూడదని..చివరి రెండేళ్లు పాదయాత్ర చేస్తారు కాబట్టి అంతా కవర్ అయిపోతుదంని పార్టీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రజలు ఆయన మూడేళ్లు ఏం చేశారన్నది మర్చిపోతారని. చివరి రెండేళ్ల పోరాటంతోనే ఓట్లేస్తారని అంటున్నారు.

# భారత్ vs న్యూజిలాండ్ మధ్య ఫైనల్ ఫైట్.. నేడు కెప్టెన్ రిటైర్మెంట్?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ ఫైనల్ లో న్యూజిలాండ్ జట్టుతో భారత్ తలపడనుంది. సొంతగడ్డపై, భారీ అభిమాన సందోహం మధ్య కప్పు గెలిచేందుకు టీమిండియాకు మెరుగైన అవకాశాలే ఉన్నాయని క్రీడా విశ్లేషకులు అంటున్నారు. ఈ మ్యాచ్ అయ్యాక ఇండియన్ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అంతర్జాతీయ క్రికెట్ కి రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే సూర్యకుమార్ 35 ఏళ్ల వయసు పెరిగింది, ఫామ్ తగ్గింది. కెరీర్ డైలామాలో ఉంది. కాబట్టి రిటైర్మెంట్ కి ఇది సరైన సమయమే.. వరల్డ్ కప్ గెలిచి రిటైర్మెంట్ ఇవ్వడం అనేది అతడి ఇష్టం.కాగా సూర్య కుమార్ యాదవ్ ఇప్పటి వరకు టెస్టుల్లో ఒకే మ్యాచ్ ఆడాడు.. రెండేళ్లు వన్డే జట్టులో ఆడినా.. 2023 ప్రపంచకప్ ఫైనల్లో పేలవ ప్రదర్శనతో అతడిపై వేటు పడింది. ఇక అప్పటి నుంచి టీ20లకి మాత్రమే అతడు పరిమితం అయ్యాడు. ఏడాదిన్నర కిందట వెస్టిండిస్ తో టీ20 ప్రపంచకప్ గెలిచాక.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఒకేసారి టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. రోహిత్ స్థానంలో టీ20 జట్టు పగ్గాలు అందుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో భారత జట్టు ఒక్కటంటే ఒక్క సిరీస్ కూడా ఇప్పటి వరకు ఓడిపోకపోవడం గమనార్హం. ఇప్పుడు సొంతగడ్డపై జరుగుతున్న టీ20 పొట్టి కివీస్ తో ఫైనల్ ఆడబోతోంది. ఇందులో గెలిస్తే.. జట్టుకి ప్రపంచకప్ అందించిన కెప్టెన్ గా దిగ్గజాల జాబితాలో చేరతాడు.. టీ20 క్రికెట్ నుంచి రిటైరవ్వడానికి ఇంతకంటే మంచి ఛాన్స్ మరొకటి ఉండదు. ఒకవేళ భారత జట్టు ఫైనల్లో ఓడితే.. సూర్యకుమార్ యాదవ్ కి మరో ఛాయిస్ లేదు. అతడిపై సెలక్టర్లు వేటు వేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. వాళ్లకు ఛాన్స్ ఇవ్వకూడదు అనుకుంటే.. తనే స్వయంగా రిటైర్మెంట్ ప్రకటించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎందుకంటే కెప్టెన్ అయిన దగ్గర నుంచి అతడు పెద్దగా రాణించిన దాఖలాలు లేవు. కెప్టెన్ కావడానికి ముందు సూర్య 68 మ్యాచ్లో 43.33 సగటుతో 2,340 రన్స్ చేశాడు. అందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. కానీ కెప్టెన్ అయ్యాక 41 మ్యాచ్ లలో 26.62 సగటుతో 932 రన్స్ చేశాడు. ఒక్క సెంచరీ లేదు.. కెప్టెన్ కావడం వల్లే జట్టులో కొనసాగుతున్నాడు కానీ.. ఇలాంటి ప్రదర్శన చేసిన ప్లేయర్ పై వేటు పడేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సూర్యకుమార్ ఆధ్వర్యంలో టీమిండియా వరుసగా సిరీస్ లు గెలిచిన.. అందులో అతడి పాత్ర పెద్దగా లేదని విమర్శలు వచ్చాయి. దీంతో సూర్య నిజంగానే ఫైనల్ అనంతరం రిటైర్మెంట్ ఇస్తాడా లేదా అనేదానిపై ఉత్కంఠ కొనసాగుతుంది.

# అభిషేక్ శర్మని జట్టు నుంచి తప్పించండి.. ఫైనల్‌కి ముందు మాజీ క్రికెటర్ షాకింగ్ కామెంట్స్






**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ కీలక సూచన చేశాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించి రింకూ సింగ్‌కు అవకాశం ఇవ్వాలని తెలిపాడు. ఈ టోర్నమెంట్‌లో అభిషేక్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నాడు. జింబాబ్వేపై ఒక అర్ధశతకం తప్ప ఇతర మ్యాచ్‌లలో అతను పెద్దగా రాణించలేదని గుర్తు చేశాడు. బ్యాటింగ్‌లోనే కాదు, ఫీల్డింగ్‌లో కూడా అతను కొన్ని కీలక క్యాచ్‌లు వదిలేయడంతో జట్టుపై తీవ్ర ప్రభావం చూపించిందని వ్యాఖ్యానించాడు.

టీ20 వంటి చిన్న ఫార్మాట్‌లో మార్పులు చేయడం తప్పు కాదు.. వెస్టిండీస్ జట్టు కూడా ఇదే విధంగా రోస్టన్ చేజ్‌ను ఓపెనర్‌గా పంపింది అని మహమ్మద్ కైఫ్ తెలిపారు. పెద్ద మ్యాచ్ కి ముందు మార్పులు చేయడం కొన్నిసార్లు జట్టుకు ప్రయోజనం కలిగిస్తుందని వెల్లడించాడు. సంజు శాంసన్‌ను జట్టులోకి తీసుకురాగానే అతను అద్భుతంగా ఆడాడు.. ఆ మార్పుతో జట్టుకు లాభం కలిగిందన్నారు. భారత జట్టులో అనుభవజ్ఞులైన ప్లేయర్స్ చాలా మంది ఉన్నారని చెప్పుకొచ్చాడు. రింకూ సింగ్ ఎక్కడ ఆడినా పరుగులు చేసే ఆటగాడు.. టెస్టులు, రంజీ ట్రోఫీ లేదా ఐపీఎల్ అయినా అతడు తన ప్రతిభను నిరూపించుకున్నాడని పేర్కొన్నాడు. ఒక ఆటగాడు ఫామ్‌లో లేకపోతే, బయట మంచి ఫామ్‌లో ఉన్న ప్లేయర్ కి అవకాశం ఇవ్వడం తప్పు కాదని చెప్పాడు. డగౌట్‌లో రింకూ సింగ్ ఉన్నప్పుడు అతనికి ఎందుకు ఛాన్స్ ఇవ్వడం లేదని కైఫ్ ప్రశ్నించాడు. అభిషేక్ శర్మను సంజు శాంసన్‌తో పోల్చడం సరికాదని కైఫ్ అన్నారు. అభిషేక్ ఇంకా ఐసీసీ టోర్నమెంట్‌లలో కొత్త ప్లేయర్, శాంసన్ మాత్రం అనుభవజ్ఞుడైన ఆటగాడని వివరించాడు. అతడు టీ20 క్రికెట్‌లో 8000కుపైగా పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో అత్యుత్తమ హిట్టర్లలో ఒకడిగా నిలిచాడు. ఇప్పటికే స్థిరమైన ఆటగాడిగా శాంసన్ గుర్తింపు పొందాడు. కానీ అభిషేక్ శర్మ ఇంకా యంగ్ క్రికెటర్ మాత్రమే.. తన ఆటను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరో ఆటగాడు వరుణ్ చక్రవర్తి ప్రదర్శనపై కూడా చర్చ జరుగుతున్నప్పటికీ అతన్ని జట్టు నుంచి తప్పించే అవకాశం తక్కువగా ఉందని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తెలిపాడు. వరుణ్ చక్రవర్తి వచ్చే మ్యాచ్‌లో తన బౌలింగ్ లైన్‌ను మార్చి మెరుగ్గా బౌలింగ్ చేసే ఛాన్స్ ఉందన్నాడు.

# టీ20 ప్రపంచ కప్ ఫైనల్స్‌లో టీమిండియా రికార్డులు..




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరిన భారత జట్టు మరోసారి చరిత్ర సృష్టించేందుకు అడుగు దూరంలో నిలిచింది. న్యూజిలాండ్‌తో జరగనున్న ఈ ఫైనల్ పోరుతో టీమిండియా టీ20 ప్రపంచకప్ చరిత్రలో నాలుగోసారి ఫైనల్‌కు చేరిన తొలి జట్టుగా రికార్డుల్లోకి ఎక్కింది. ఇప్పటి వరకు ఇండియన్ టీమ్ మూడు సార్లు ఫైనల్ ఆడగా, అందులో రెండు సార్లు టైటిల్‌ను దక్కించుకుంది. ఈసారి కూడా ట్రోఫీని గెలిచి ప్రపంచ క్రికెట్ లో అధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంది.

**2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్:**

టీ20 ప్రపంచకప్ ప్రారంభమైన మొదటి టోర్నమెంట్ 2007లోనే భారత్ ఫైనల్‌కు చేరుకుంది. మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలోని యువ భారత జట్టు అద్భుత ప్రదర్శనతో పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఐదు పరుగుల తేడాతో విజయం సాధించి మొదటిసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆ ఫైనల్ మ్యాచ్ లో గౌతమ్ గంభీర్ కీలక పాత్ర పోషించాడు. జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో అతడు 54 బంతుల్లో 75 పరుగులు చేసి భారత జట్టు విజయంలో కీ రోల్ పోషించాడు.

**2014 టీ20 ప్రపంచకప్ ఫైనల్:**

టీమిండియా రెండోసారి 2014లో టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరింది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలోని షేర్---ఎ---బంగ్లా నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన ఫైనల్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఆ విజయంతో శ్రీలంక తన తొలి టీ20 ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది.

**2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్:**

2024లో భారత్ మూడోసారి ఫైనల్‌కు చేరి దక్షిణాఫ్రికాపై 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో టీమిండియా రెండోసారి టీ20 ప్రపంచకప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఆ ఫైనల్ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ అద్భుతమై ఇన్నింగ్స్ ఆడాడు. 76 పరుగులు చేసి టీమిండియా జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ప్రదర్శనకు గాను అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వరించింది.

**2026లో చరిత్ర సృష్టించే ఛాన్స్:**

2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ మరోసారి ఫైనల్‌కు చేరుకుంది. న్యూజిలాండ్‌తో జరిగే ఈ తుది పోరులో విజయం సాధిస్తే టీమిండియా మరో చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో వరుసగా టైటిల్‌ను కాపాడుకున్న తొలి జట్టుగా నిలవనుంది.

# దళపతి 'జన నాయగన్' కోసం ఆ ముగ్గురు!



ప్రగ్యా జైస్వాల్ ఎల్లప్పుడూ మంచి సూర్యాస్తమయాన్ని అభినందిస్తూ ఉంటుంది



మృణాల్ ఠాకూర్ సొగసైన బ్లాక్ చీర లుక్‌లో స్టన్స్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి కథనాయకుడిగా నటించిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ -జన నాయగన్-. ఈ మూవీని ఏ క్షణాన మొదలు పెట్టారో కానీ అడుగడుగున ఇబ్బందులే తలెత్తుతున్నాయి. ఇంత వరుకు ఏ స్టార్ హీరో సినిమాకు రాని ఇబ్బందులు ఈ మూవీకి ఎదురవుతున్న విషయం తెలిసిందే. విజయ్ నటించిన చివరి సినిమా సాఫీగా రిలీజ్ అవుతుందని అభిమానులు, ఇన్నేళ్లు స్టార్ హీరోగా అభిమానుల్ని అలరించిన కథానాయకుడిగా గ్రాండ్‌గా ఫేర్‌వెల్ ఇవ్వాలని మేకర్స్ భారీ స్థాయిలో రిలీజ్ కోసం ప్లాన్ చేసుకోవడం తెలిసిందే.జనవరి 9న పొంగల్ బరిలో భారీగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే సెన్సార్ బృందం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడంతో సినిమా రిలీజ్ వాయిదాపడి అంతరిని షాక్‌కు గురి చేసింది. మేకర్స్ షాక్ నుంచి తేరుకుని మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించడం, కోర్టు సెన్సార్ వారిని మందలించి సర్టిఫికెట్ జారీ చేయాల్సిందేనని తీర్పు చెప్పడంతో అభిమానులు, మేకర్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఇక సినిమా రిలీజ్‌కు ఎలాంటి అడ్డంకులు లేవని సంబరాలు చేసుకున్నారు.



ఇక్కడే డామిట్ కథ అడ్డంతిరిగింది. సీబీఎఫ్‌సీ వర్గాలు మద్రాస్ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుని సవాల్ చేయడంతో మళ్లీ కథ మొదటికొచ్చి -జన నాయగన్- రిలీజ్ ఆగిపోయింది. ఫైనల్‌గా సినిమా చుట్టూ జరుగుతున్న వివాదాన్ని అర్థం చేసుకున్న మేకర్స్ సెన్సార్ వారికి వ్యతిరేకంగా వేసిన పిటీషన్‌ని రిటర్న్ తీసుకుని వారు అడిగిన కట్స్‌కు అంగీకారం తెలుపుతూ ఫైనల్ కట్‌ని రివైజింగ్ కమిటీకి పంపించి గత కొన్ని రోజులుగా ఎదురు చూస్తున్నారు. ఫైనల్‌గా రివైజింగ్ కమిటీ నుంచి మేకర్స్‌కి మెయిల్ వచ్చేసింది.మార్చి 9న మధ్యాహ్నం 2 గంటలకు సినిమాని రివ్యూ చేస్తామని ప్రకటించారు. దీంతో కేవీఎన్ ప్రొడక్షన్ వర్గాల్లో కొత్త ఉత్సాహం మొదలైంది. రివైజింగ్ కమిటీ సినిమా చూసి సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వబోతోంది. మార్చి 9న కానీ, లేదా రెండు మూడు రోజుల్లో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేస్తే సినిమాని ఇదే నెలలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే దళపతి కోసం ముగ్గురు స్టార్ డైరెక్టర్లు రంగంలోకి దిగినట్టుగా తెలుస్తోంది. విజయ్‌తో భారీ సినిమాలని అందించిన లోకేష్ కనగరాజ్, అట్లీ, నెల్సన్ దిలీప్ కుమార్ ఈ మూవీలోని ఓ కీలక ఘట్టంలో అతిథి పాత్రల్లో కనిపించనున్నారని తెలిసింది. విజయ్ చివరి సినిమా కావడంతో ఈ ముగ్గురు డైరెక్టర్లు ఇందులో అతిథి క్యారెక్టర్లలో కనిపిస్తారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ఇదిలా ఉంటే తెలుగు సూపర్ హిట్ ఫిల్మ్ -భగవంత్ కేసరి- ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇంత వరకు ఆ విషయాన్ని అధికారికంగా అంగీకరించని మేకర్స్ ఫైనల్‌గా ఈ మూవీ డిటైల్స్‌లలో ఇది -భగవంత్ కేసరి- రీమేక్ అని ప్రకటించడం గమనార్హం.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965